# కరీంనగర్ వార్త

ఆదివారం 4, సెప్టెంబర్ 2022 16 పేజీలు




## పోషకాహార లోపం నివారించేలా పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



2వపేజీలో...

# త్రిముఖ పోటీ తప్పదా?

- ప్రధాన పార్టీల మధ్యే పోటీ
- కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో పెనుమార్పులు
- పాదయాత్రలు ఫలితమిచ్చేనా?
- దూకుడు పెంచిన ప్రతిపక్షాలు
- అభివృద్ధే ఎజెండాగా అధికార పార్టీ
- రంగులు మారుతున్న రాజకీయం

2 లో..



### రాజుకున్న రాజకీయ వేడి

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఉద్యమాల పురుటి గడ్డ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలు ఎప్పుడూ సెన్సేషనల్‌గానే ఉంటాయి. ఎంతో మంది లీడర్లను తీర్చిదిద్దిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఉంటుంది. జిల్లా రాజకీయాల్లో తాజా పరిస్థితులు ఏ పార్టీకి అనుకూలమో.. ఏ పార్టీలకు ప్రతికూలమో.. ప్రస్తుత పరిస్థితులు సంశయాన్ని మిగులుస్తున్నాయి. ఉద్యమ పార్టీగా అవతరించిన టిఆర్ఎస్‌కు కంచుకోటగా మారిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వరుస విజయాలను మూటగట్టుకుంది. ముచ్చటగా మూడోసారి అధికారాన్ని, అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సన్నద్ధమవుతోంది. కాగా ప్రధాన ప్రతిపక్షాలుగా ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీల గ్రాఫ్ పెరుగుతుండడంతో త్రిముఖ పోటీ తప్పదని స్పష్టమవుతోంది.. కాగా రెండుసార్లు అధికారంలో ఉన్న పార్టీకి తిరిగి మూడోసారి పరిపాలించే అవకాశం కలుగలేదనే సెంటిమెంట్ బలంగా నాటుకుపోయింది. అయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు చరిత్రను తిరగ రాస్తారా? మార్పును కోరుతున్నారా? అనేది రాజకీయ విశ్లేషకులకు సైతం అంతుపట్టడం లేని పరిస్థితులు నెలకొన్నాయి.

## మానకొండూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### వేములవాడ దైవదర్శనానికి వెళ్తుండగా కారును ఢీకొన్న లారీ

### భార్యభర్తలు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** తన కూతురు మూడు నాలుగు రోజుల్లో అమెరికా దేశానికి వెళ్తున్న సంతోషంలో వేములవాడ రాజన్న దైవదర్శనానికి వెళ్తున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధానరహదారి అయిన జాలగుట్ట సమీపంలో సంఘటన మానకొడూర్‌లో జరిగింది.



2వపేజీలో...

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- పోలీస్ కమిషనర్ సత్యనారాయణ

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ అన్నారు.

16వ పేజీలో...




## ఈ నెల 5 నుంచి స్వచ్ఛ గురుకులం

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

- పరిశుభ్రమైన గురుకుల విద్యాలయాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన గురుకుల విద్యాలయాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వచ్ఛ గురుకులం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

# త్రిముఖ పోటీ తప్పదా?

మొదటి పేజీ తరువాయి

అప్పుడే ఐదేళ్ల పదవీకాలం దగ్గరపడుతోంది. ఎన్నికల సమయం రానే వస్తోంది. మళ్లీ జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలు, బహిరంగ సభలతో చేస్తున్న రాజకీయాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఎన్నో దశాబ్దాల నుంచి రాజకీయాల్లో కీలకమైన మార్పులకు కరీంనగర్ కేంద్ర బిందువుగా మారింది.. జిల్లాల పునర్విభజన అనంతరం టిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య అంతరం పెరిగిపోయింది. కొంత మంది ఆశావహులు టికెట్లు, పదవులు ఆశించి భంగపడ్డారు. దీంతో పార్టీ కార్యకాలపాలకు దూరంగా ఉంటున్నారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇతర ప్రతిపక్ష పార్టీల్లో చేరుతున్నారు. ఇదే అదునుగా బావించిన ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అసంతృప్తి నేతలను బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. కొంత వరకు ఈ విషయంలో ఆయా ప్రతిపక్షాలు సఫలీకృతమైనట్లు తెలుస్తోంది. అయితే టిఆర్ఎస్ పార్టీ వెనుకడుగు వేయకుండా వ్యూహాత్మకంగానే ముందుకెళుతోంది. అబివృద్ధి, సంక్షేమ పథకాలే లక్ష్యంగా ప్రజలకు చేరువయ్యేందుకు కృషి చేస్తుంది. అందుకు టిఆర్ఎస్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి కింది స్థాయి కార్యకర్తల వరకు ప్రజల్లోనే ఉండాలని అధిష్టానం దిశానిర్దేశం చేస్తోంది. ప్రతిపక్షాలు పాదయాత్రల పేరుతో ప్రజలతో మమేకమయ్యేందుకు ముందుకు సాగుతున్నారు. ఈ పాదయాత్రలో ప్రధానంగా అధికార టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై నిలదీస్తూ ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు సాధన చేస్తున్నారు.

**టిఆర్ఎస్ కంచుకోట..:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒకనాడు కాంగ్రెస్, టిడిపిలకు కంచుకోట, ఇక తెలంగాణ ఉద్యమం నుంచి మాత్రం టిఆర్ఎస్ పెట్టిన కోటగా మారింది. తెలంగాణ ఉద్యమంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కెసిఆర్‌ను మూడుసార్లు ఎంపిగా గెలిపించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పరిపాలించింది. 2018 ఎన్నికల్లో కూడా మరోసారి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రెండోసారి పట్టం కట్టారు. 2014లో ఉమ్మడి జిల్లాలో ఉన్న 13 సీట్లలో టిఆర్ఎస్ పార్టీకి 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలు గెలిచారు. కాంగ్రెస్ పార్టీ జగిత్యాల ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి ఒక్కరే ఉండేవారు. 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హుస్నాబాద్ భారీ బహిరంగతో, 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం కూడా కరీంనగర్ నుంచే కెసిఆర్ ప్రారంభించారు. ఎంపిగా బోయినిపల్లి వినోద్‌కుమార్ బరిలో నిలపగా మానేరు రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన బారీ బహిరంగ సభలో సిఎం కెసిఆర్ మాట్లాడుతూ బిజెపిని ఉద్దేశించి హిందుగాల్లు, బొందుగాల్లు అనే వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత బండి సంజయ్ కరీంనగర్ ఎంపిగా భారీ మెజారిటీతో గెలిచాడు. ఇక 2018లో కూడా ఉమ్మడి జిల్లా నుంచి ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఒక్క శ్రీధర్‌బాబు మాత్రమే ఉండేవారు. ఆ తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగిత్యాల జీవన్‌రెడ్డి కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీగా గెలు పొందారు. కాంగ్రెస్‌కు జిల్లా నుంచి ఉభయసభలకు ఇద్దరు ప్రతిపక్ష నేతలయ్యారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు స్థబ్ధుగా ఉన్నప్పటికీ గత కొంతకాలంగా దూకుడు పెంచి ప్రజల్లో మమేకమవుతోంది. కరీంనగర్ నియోజకవర్గంలో భీముడిగా పేరొందిన ఎమ్మెల్యే, మంత్రి గంగుల కమలాకర్‌కు ధీటు ఎవరూ రారనే చర్చ జరుగుతోంది. నాలుగో సారి కూడా ఆయన కరీంనగర్‌లో పోటీ చేస్తే గెలుపును ఆపలేరని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం..

**ప్రతిపక్షాల దూకుడు.. :** 2019లోనే బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్‌ను కరీంనగర్ ఎంపిగా గెలిపించారు. ఆ తర్వాత 2020లో బండి సంజయ్‌కు రాష్ట్ర బిజెపి పగ్గాలు అప్పగించారు. . ఇక 2021లో టిఆర్ఎస్ మంత్రిగా బర్తరఫ్ అయిన ఈటల రాజేందర్ టిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. హుజురాబాద్ ఉప ఎన్నికలో భారీగా డబ్బులు, మద్యం విచ్చలవిడిగా ఏరులై పారినప్పటికీ చివరికి ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా మెజారిటీతో గెలుపుసాదించారు. ఆ సమయంలో హుజురాబాద్ నియోజకవర్గంలో మంత్రి హరీష్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు మకాం వేసినప్పటికీ ఈటల రాజేందర్ గెలుపును ఆపలేకపోయింది. అయితే ఇదంతా టీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయిందా అన్నట్లుగా ప్రచారం జరిగినప్పటికీ అధికార పార్టీ వ్యూహాత్మకంగా అక్కడే పాడిశౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టింది. ఈటల రాజేందర్ గెలుపు బిజెపికి ఉత్సాహాన్నిచ్చింది. ఇదే అదునుగా గ్రాఫ్ పెంచుకునేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. మొదటి, రెండో, మూడో విడతలో టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సిఎం కెసిఆర్‌ను తీవ్రంగా విమర్శిస్తూ ప్రజలతో కలిసి వారి విజ్ఞప్తులను స్వీకరిస్తూ పాదయాత్ర చేశారు. ఈ రాజకీయాలు కాస్తా మతవిద్వేశాలకు వరకు దారితీసింది. ఈ క్రమంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో కార్యక్రమాలు, కౌంటర్లు, ప్రసంగాలు చేస్తూ మరింత ఉత్సాహాన్నిచ్చారు. ఆయా నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పటిష్టతకు నేతలు కృషి చేస్తున్నారు. నేతల మధ్య అంతరాలుండడమే కాంగ్రెస్ లోపంగా తెలుస్తోంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ పాదయాత్ర చేసి కాంగ్రెస్ కార్యకర్తలకు ఉత్సాహాన్నిచారు. గత కొంత కాలంగా సైలెంట్‌గా ఉన్న పొన్నం ప్రభాకర్ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అన్ని విధాలా కృషి చేస్తున్నారని చెప్పుకోవచ్చు.. అయితే ఆయన కరీంనగర్ విషయానికొస్తే ఇక్కడ ఎమ్మెల్యేగానూ.. ఆ తర్వాత ఎంపీగానూ పోటీ చేయవచ్చంటున్నారు సన్నిహితులు.. ఆయన పార్లమెంట్ నియోజకవర్గంలోని హుస్నాబాద్‌లో సీనియర్ నాయకుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి అలిగి బిజెపిలో చేరాడు. ఇక టిఆర్ఎస్ పార్టీలోనూ భారీ కుంపటి ఉంది. అధికార పార్టీలో ఉన్న ప్రజాప్రతినిధులకు తిరిగి సీటు ఇస్తారా లేదా అన్న సంశయంలోనే ఉన్నారు.. కచ్చితంగా మార్పులుంటాయని టిఆర్ఎస్ వర్గాలు చెప్పకనే చెబుతున్నాయి.

## పోషకాహార లోపం నివారించేలా పటిష్ట చర్యలు

మొదటి పేజీ తరువాయి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ప్రతి ఇంటిలో పోషకాహార లోపం నివారించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సంబంధిత అధికారులతో పోషణ్ అభియాన్ కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అమలు ప్రణాళిక తదితర అంశాలను వివరిస్తూ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోషకాహార లోపం లేకుండా పకడ్బందీగా చర్యలను చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో సాయంత్రం వేళ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించి పోషణ్ అభియాన్‌పై అవగాహన కల్పించాలని, ప్రజలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పోషణ అభియాన్ పోస్టర్‌ను ఆవిష్కరించి, అధికారులచే పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, సిడిపివోలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ఈ నెల 5 నుంచి స్వచ్ఛ గురుకులం

మొదటి పేజీ తరువాయి

శనివారం స్వచ్ఛ గురుకులం కార్యక్రమ కార్యచరణపై జిల్లాలోని సాంఘిక, గిరిజన సంక్షేమ విద్యా సంస్థల ప్రిన్సిపాల్‌లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల నుంచి వారం రోజుల పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలు, ఐదు గిరిజన సంక్షేమ విద్యా సంస్థల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరు భాగస్వామ్యం అయ్యేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. స్వచ్ఛ గురుకులం కోసం ప్రభుత్వం గురుకులానికి 20 వేల చొప్పున కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ గురుకులం కార్యక్రమంలో బాగంగా ఈ నెల 7న చేపట్టే టాయిలెట్లు, వాష్‌రూంలు, హ్యాండ్‌వాష్ ఏరియాలు, వాటర్ ట్యాంక్‌లు, మురికికాలువలు, వాటర్ లాగింగ్ ఏరియాలు తదితర వాటిని శుభ్రపరిచే కార్యక్రమాలలో సంబంధిత పంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది పాలుపంచుకునే విధంగా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్‌లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అవసరమైన లాజిస్టిక్‌ను సమకూర్చుకునేందుకు రెవెన్యూ అదనపు కలెక్టర్ గైడ్ చేస్తారని తెలిపారు. నీటి స్వచ్ఛతను మిషన్ భగీరథ ఇంజనీర్లు పరీక్షిస్తారని ఆయన తెలిపారు. స్వచ్ఛ గురుకులం కార్యక్రమం పూర్తయిన తరువాత ప్రభుత్వం నామినేట్ చేసిన అధికారులు జిల్లాలోని గురుకులాలను సందర్శించి పరిసరాలను తనిఖీ చేసి మార్కులు ఇస్తారని వాటి ఆదారంగా జిల్లా, రాష్ట్రస్థాయి బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. గురుకులంలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని కావాల్సిన మొక్కల సర్వేను సంబంధిత పంచాయతీకి తెలుపాలని ప్రిన్సిపాల్‌లకు సూచించారు. గురుకులాల్లో కిచెన్ గదులు, నిత్యావసర నిలువ గదులకు కలర్ వేయించాలని ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో ప్రబావంతంగా జరిగేందుకు ప్రతి గురుకులానికి ఒక్కో జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా బాధ్యతలు ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 5న మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ జయంతి రోజు స్వచ్ఛ గురుకుల ప్రతిజ్ఞతో ప్రారంబమవుతుందని మొదటి రోజున గురుకుల ఆవరణలో చెత్త తొలగింపు, ప్రతి ఒకరు చేతి గొడుగులు దరించి విదిగా మాస్క్ పెట్టుకోవాలన్నారు. రెండో రోజు స్టాప్ రూంలు, ప్రత్యేక గదులు, వెల్‌నెస్ సెంటర్, స్పోర్ట్స్ రూం, లేబోరేటరీలు తదితర వాటిని శుభ్రం చేయలన్నారు. మూడో రోజు వాష్ రూంలు, హ్యాండ్‌వాష్ ఏరియాలు, వాటర్ ట్యాంక్‌లు, డ్రైనేజీ బ్లాక్‌లు, తదితరు వాటని శుభ్ర పర్చాలన్నారు. నాలుగోరోజు గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులతో ఉన్న హాస్టల్ కమిటీ బాగస్వామ్యం కావాలని, బోదనేతర సిబ్బంది, ప్రిన్సిపాల్, స్వీపింగ్, పారిశుద్య కార్మికులు, ప్లంబర్, ఎలక్ట్రీషన్‌లు కలిసి వంటగదిని శుభ్ర పర్చాలని కలెక్టర్ తెలిపారు. ఐదోరోజు గ్రీన్ స్కూల్ డ్రైవ్‌డే, ఇన్నోవేటివ్ డ్రైవ్, ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాప్‌ను విభజించి గ్రూపులను ఏర్పాటు చేయాలన్నారు. ఆరో రోజు స్వచ్ఛ గురుకుల డ్రైవ్ ప్రాముఖ్యతను తెలిపేలా విద్యార్థులతో నాటకాలు, నృత్యాలు, పాటలు, ప్లాష్ మాబ్ వంటి ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛ గురుకుల వారోత్సవాలను ముగింపు బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు, విద్యా సంస్థల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి



మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లాకు చెందిన మామిడాల సురేందర్(43, మామిడాల మాధవి(38), మామిడాల మేఘన, అశోక్ కుటుంబ సభ్యులందరు కలిసి తన కారులో వరంగల్ నుండి వేములవాడ దైవ దర్శనానికి వెళ్తుండగా మానకొండూర్ కేంద్రంలోని ప్రధాన రహదారి అయిన జాలగుట్ట సమీపంలో కరీంనగర్ నుండి వరంగల్ వైపు వెళ్తున్న లారీ కారును ఢీకొనడంతో కారులో ఉన్న మామిడాల సురేందర్, అక్కడికక్కడే మృతి చెందగా మాధవి కరీంనగర్ హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. తన కూతురు మేఘన విదేశాలకు వెళుతున్న సంతోషం రోడ్డు ప్రమాదంతో ఆకుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించిన జిల్లా పరిషత్ చైర్మన్




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** జిల్లా పరిషత్ కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ నిర్వహించారు. శనివారం జడ్పి కార్యాలయంలో 1, 2, 4, 7వ స్థాయి సంఘాల సమావేశాలను నిర్వహించారు. ఫైనాన్స్ ప్లానింగ్, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, గనుల అభివృద్ధి, పనులు, సంబంధిత అంశాలపై జడ్పి చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి జరుగుతున్న పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన జరుగుతున్న విధానంపై జడ్పి చైర్మన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద జిల్లాలో ఎంపిక చేసిన 191 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వం నుంచి అందిన రూ.2కోట్ల నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిమండలంలో 2 ఆదర్శ పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలని జడ్పి చైర్మన్ ఆదేశించారు. హరితహారం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం కనీసం 75శాతం మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. భగీరథ ఎంట్రా విలేజ్ పనుల కింద జిల్లాలో ఇప్పఇ వరకు రూ.166 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి 321 ఓవర్ హెడ్ ట్యాంకులు, 2038.85 మీటర్ల మేర అంతర్గత పైప్‌లైన్, 148106 ఇళ్లలో నల్లా కనెక్షన్, తాగునీరు అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఉన్న 432 గ్రామీణ ఆవాసాల్లో తాగునీటి సరఫరా జరుగుతున్నట్లు పంచాయతీ తీర్మాణాలు స్వీకరించామని, మిగిలిన 6 ఆవాసాలకు సంబంధించిన తీర్మాణాలు సైతం సేకరించాలని జడ్పి చైర్మన్ సూచించారు. సమావేశంలో జడ్పి వైస్ చైర్ పర్సన్ మండిగ రేణుక, జడ్పి సిఈవో శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, ఈఈ పంచాయతీ రాజ్ మునిరాజ్, జడ్పిటిసిలు బండారి రాంమ్మూర్తి, తగరం సుమలత, ఆముల నారాయణ, బొద్దుల లక్ష్మి నర్సయ్య , పుస్కూరు పద్మజ, వంగల తిరుపతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మారువాండ్ల దివాకర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులున్నారు.

## పోషకహారంపై అవగహన సమావేశం

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

మండలం లోని బతికపల్లి గ్రామంలో శనివారం పోషకహారంపై అవగహన సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సమా వేశంలో సర్పంచ్ తాటిపర్తి శోభరాణి మాట్లాడుతూ గర్భినీలు, బాలింతాలు, పిల్లలు పోషకహారం తీసుకోవటం వలన కలిగే లాభాలను వివరించారు. పుట్టిన పిల్లలకు వైద్య సిబ్బంది చెప్పిన విధంగా టీకాలు వేయించాలన్నారు. పోషకహారం ప్రతి ఒక్కరు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మహేంధర్, కార్య దర్శి ప్రేమలత, అంగన్ వాడీ లు రత్నమాల, మణెమ్మ, రమాదేవి, శైలజ, సౌజన్య, జమున, ఎఎస్ం సంధ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మానేరునది నుండి ఇసుక మాఫియా యధేచ్ఛగా ఇసుక దోపిడీ..!

## - మైనర్లే ట్రాక్టర్ డ్రైవర్లు పట్టించుకోని అధికారులు



మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని మానేరునది నుండి యధేచ్ఛగా ఇసుక మాఫియా యధేచ్ఛగా ఇష్టా రీతిలో ఇసుకను పగలు రాత్రి తేడాలేకుండా దోపిడీ చేస్తున్నారు. మండలంలోని మానేరు తీర గ్రామాలైన గోపాల్‌పూర్, చిన్నఓదాల, ఆరెంద, వెంకటాపూర్ గ్రామాలనుండి ప్రతిరోజు వందల సంఖ్యలో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లపైన మైనింగ్, రెవెన్యూ, పోలీసుల కన్నుకప్పి రవాణా చేస్తున్నారు. ఇసుక రవాణా చేసే వారు ట్రాక్టర్లను తొందరగా అనుకున్న గమ్యస్థానంలో ఇసుకను డంప్‌చేసి తిరిగి మళ్ళీ తీసుకరావటానికిగాను పోటాపోటీగా అతివేగంగా ట్రాక్టర్లను రోడ్డుపైన నడిపిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఇదిలా ఉండగా చాలా ట్రాక్టర్లను మైనర్లు ఏలాంటి లైసెన్సు లేనివారు నడిపిస్తుండటం విశేషం. గోపాల్‌పూర్, చిన్నఓదాల గ్రామాలనుండి అక్రమంగా మానేరు ఇసుకను తరలించే ట్రాక్టర్లు రచ్చపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నుండి సూరయ్యపల్లి మీదుగా మంథనికి నడిపిస్తూ ప్రతిరోజు ఈ దారివెంట దాదాపు 50పై చిలుకు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. దీనిపైన సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినను వారు పట్టించుకోవటం లేదు. ప్రత్యేకంగా అక్రమంగా ఇసుకను తరలించే వారిని పట్టుకోవల్సిన మైనింగ్ అధికారులు ఇక్కడ కనిపించక పోవటం విశేషం, ఇదిలా ఉండగా అక్రమంగా మానేరు ఇసుకను తరలించే మాఫియా వారు బహిరంగంగా తాము అధి కారులకు మామాళ్లు ఇచ్చుకుంటున్నామని తమను ఎవరు ఏమి చేయరని చెప్పుకోవటం విశేషం, అధికారుల అండ ఉండటంతోనే తాము ఇంత ధైర్యంగా ఇసుకను తరలిస్తున్నామని అక్రమార్కులు చెప్పటం కొసమెరుపు. ఇదిలా ఉండగా అక్రమంగా ఇసుకను తరలించే వారితో సాండ్‌టాక్సీ ట్రాక్టర్ల యజమానులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గోపాల్‌పూర్, చిన్నఓదాల తదితం ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపైన చర్యలు తీసుకోవటంతో పాటు మైనర్లతో ట్రాక్టర్లు నడిపిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న వారిని గుర్తించి వారిపైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సాహసం చేసిన సర్వీసుబుక్‌లు తెచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం

మంథని - ప్రభాతవార్త



గత జూలైనెలలో కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ వరదనీటిలో మునిగిపోగా కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతో సాహసం చేసి ప్రమాదకర స్థితిలో వరదనీటిలో వెళ్లి దాదాపు 25మంది ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీసు బుక్‌లను తీసుకవచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు తమ్మనభట్ల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సాహసం చేసి సర్వీసుబుక్‌లను తీసుకవచ్చిన ఉపాధ్యాయులు ఎం.కృష్ణ, బి.కిశోర్, ఒడ్నాల సహేందర్, టి.రాజేశ్, ఎల్, పవన్, ఎల్.శంకర్‌లను ఆమె సన్మానించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి సర్వీసు బుక్ చాలాకీలకమని దానిపైననే ఉద్యోగి ఆధారపడి ఉండాల్సి వస్తుందని అలాంటి సర్వీసుబుక్‌లు దాదాపు 25మందికి సంబంధించినవి వరదనీటిలో మునిగిపోతుండటంతో వారు సాహసం చేసి ప్రమాదకరస్థితిలో దుర్వాసలో వెళ్లి సర్వీసుబుక్‌లు తీసుకరావటం పట్ల వారిని ఆమె అభినందించారు. అదేవిధంగా తన చిన్నతనంలో విద్యనేర్పిన ఏ.సావిత్రి టీచర్‌ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరితో పాటు పలువురు పాల్గొన్నారు.

## గణపతి మండపంలో పరిషత్ చైర్మెన్ పూజలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలో సెంటినరీకాలనీ జోన్ 2లోని గణపతి మండపంలో శనివారం జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివరాల్లోకి వెళ్ళితే గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలో సెంటినరీకాలనీ జోన్ 2లోని ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద నాయకులతో కలిపి ప్రత్యేక పూజలను నిర్వహంచారు.అనతరం మండప కమీటి నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గోన్న ఆయన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఆయన వేంట నాయకులు మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపిపి శ్రీదేవి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాశం ఓదేలు యాదవ్, తదితరులున్నారు.

## మారుతున్న కాలానుగుణంగా రైతులు పంటలను సాగు చేయాలి

రామగిరి-ప్రభాతవార్త

మారుతున్న కాలానుగుణంగా రైతులు తమ భూముల్లో పంటలను సాగు చేసి ఆదాయంను పొందాలని ఉద్యానవన విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ కిరణ్‌కుమార్ శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టియూ కళశాలలో మూడు రోజుల పాటు రైతులకు పండ్ల మొక్కల పెంపకం నర్సరీ నిర్వహణపై శిక్షణ తరగతులను హైదరాబాద్‌కు చెందిన ఐసిఏఆర్ నారం సంస్థ, రామగిరి ఖిల్లా కృషి విజన కేంద్రం సంయుక్తగా నిర్వహిణకు ఏర్పాట్లు చేయ్యగా శనివారం ఈ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణను మండలంలోని రైతులు పాల్గోన్న మారుతున్న కాలానుగుణంగా రైతులు తమ భూముల్లో పంటలను సాగు చేసి ఆదాయం పొందే మార్గాలను పెంపొదించుకోవాలన్నారు. ఈ మొదటి రోజు కార్యక్రమంలో జిల్లాకు చెందిన రైతులు పెద్ద ఎత్తు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రిన్స్‌పాల్ డాక్టర్ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు బాలకృష్ణ,రమేష్, విజయేందర్ రెడ్డి, తదితరులున్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కలెక్టర్‌కు విన్నపం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలో రత్నాపూర్ గ్రామాభివృద్ధికి నిధులను కేటాయించాలని గ్రామా సర్పంచ్ పల్లె ప్రతిమ శనివారం జిల్లా కల్టెకర్ డాక్టర్ సంగీత సత్యరాయణను కలిసి ముందుగా పూల మొక్కను అందించి సమస్యలను విన్నవించారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థ ఇచ్చిన డిఎంఎఫ్టీ నిధులు 734 కోట్ల నుంచి ప్రభావిత గ్రామామైన తమ రత్నాపూర్ గ్రామంకు ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని కలెక్టర్ దృష్టకి తీసుకెళ్ళారు. అదే విధంగా సింగరేణి నిర్మించు వైకుంఠ దామంకు నిర్మాణంకు కేటాయించిన నిధులతో ఖిల్లా ప్రాంతంలో ఉన్న వైకుంఠదామం అబివృద్ధికి కేటాయించాలని, సింగరేణి సీఎస్ఆర్ నిధులు రూ.25 లక్షలు పంచాయితీ భవన నిర్మాణంకు, అదే విధంగా రత్నాపూర్ నాగేపల్లి ప్రధాన రోడ్డు వద్ద సైడ్ డ్రైనేజీ నిర్మాణంకు ఖిల్లా (మేడిపల్లి) ప్రాంతంలోని ప్రభుత్వ భూములను సర్వే చేసి కెవికె, హార్టికల్చర్ కళశాలల నిర్మాణంకు కొల్పోయిన వారికి కేటయించాలని వివిధ సమస్యలపై జిల్లా కల్టెకర్‌ను కలిసి విన్నవించారు

## సమాఖ్య విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

కథలాపూర్, ప్రభాతవార్త



పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వీఓఏ, వీఏ, ఆఫీస్ బెరర్లు, సీసీలకు మోడల్ మండల సమాఖ్య విజన్ బిల్డింగ్ పై శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. జగిత్యాల జిల్లాలో మూడు మండలాలను కథలాపూర్, ధర్మపురి, కోరుట్ల ఒ క సమాఖ్యలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్డీఓ సుధీర్, డీపీఎంయ మాణిక్‌రెడ్డిలు మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యుల వ్యక్తిగత కలలను సేకరించి, ఎస్‌హెచ్‌జీ, వీఓఎంఎస్ కలల నిర్మాణ విజయ్ బిల్డింగ్ తయారు చేయటం జరుగుతుందని వివరించారు. 5సంవత్సరాల కాలపరిమితిలో కలలను ప్రణాళికలు రచించడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత సాకారం చేసుకునేందుకు, ఎస్‌హెచ్‌జీ, వీఓఎంఎస్‌ల తోర్పాటుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం నరహరి, కథలాపూర్, ఏపీయం శంకర్, కోరుట్ల ఏపీయం రమాదేవి, ధర్మపురి సీడీఓ ఆడిటట్లు దాసు, సంతోష్. దేవయ్యలతో పాటూ సంబంధిత మండల సీసీలు, వీఓఏలు, వీఓలులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎస్ఎంసీ సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని పైడమడుగు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకట్రాజం అధ్యక్షతన ఎస్ఎంసీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికై తల్లిదండ్రులు తప్పకుండా ప్రోత్సహాన్ని అందించాలనిన్నారు. పాఠశాల చైర్మన్ ఆడెపు గణేష్, గ్రామ సర్పంచ్ దమ్మ భీమారెడ్డి, ఎంపీటీసీలు పాఠశాల అభివృద్ధికై పలు తీర్మాణాలు చేశారు. గ్రామ కేడీసీసీ చైర్మన్ జగన్ మోహన్‌రావు ఎస్సెస్సీలో మంచి గ్రేడు సాధించి, బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించగా, ఆయనకు రూ. 10వేలు బహుమతిగా ప్రకటించారు. పాఠశాల క్లాసులను డిజిటల్ చేయటానికి తీర్మానించారు.

## నన్ను, నా కుటుంబాన్ని ఆదుకోండి

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని రామాజీపేట్ గ్రామానికి చెందిన ముక్కెర రమేష్ అనే వ్యక్తి నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ కుటుంబ పోషణ భారంగా మారింది. రమేష్ బ్రతుకుదెరువు కోసం అప్పులు చేసి గల్ఫ్ దేశాలు వెళ్లినప్పటికీ సరిగా పనిలేక ఇంటికి తిరిగి వచ్చాడు. విధి వక్రించి గత ఆరు నెలల క్రితం నుండి నోటి క్యాన్సర్ రూపంలో రమేష్‌ను కాటేయగా, ఏడాది నుండి నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. వ్యాధి నిర్ధారణ అయినప్పటి నుండి నెలకు దాదాపు రూ. 6వేల వ్యయం చేస్తూ మందులు వాడుతున్నప్పటికీ వ్యాధి నయం కావడం లేదని కన్నీటి పర్యంతం అవుతున్నాడు. బాధితురాలి భార్య వాణిశ్రీ మాట్లాడుతూ తమది పేద కుటుంబమని, తమకు స్థిరాస్తులు లేవని, నెలకు రూ. 6వలే మంది కొనడానికి డబ్బులు సైతం లేవని అప్పు చేసి మందులు వాడినా వ్యాధి నయం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటికి పెద్దదిక్కుగా ఉంటాడని భావించిన తన కొడుకు నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితం కావడతో తల్లిదండ్రులు ముక్కెర మరియ, నర్సయ్యలు విలపిస్తున్నారు. తన కొడుకును, తన భర్తకు కాపాడేందుకు దాతలు ముందుకు వచ్చిన ఆర్థికసాయం చేయాలని వేడుకుంటున్నారు. దాతలు అకౌంట్ నెంబర్ 62412633843, ఫోన్ ఫే నెంబర్ 9390250003నెంబర్‌కు దాతలు సాయం అందించాలని కోరుతున్నారు.

## సింగరేణి సెక్టార్ 3 పాఠశాలను సందర్శించిన ఎడ్యూకేషనల్ సొసైటీ జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి సెక్టార్ 3 పాఠశాలను సింగరేణి ఎడ్యూకేషన్ సొసైటీ జిఎం పద్మనాభ రెడ్డి సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుతో ఈ సందర్బంగా ఆయన ముఖా ముఖీ నిర్వహించారు. ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్జీ 2 ఏరియా డివైజిఎం, పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్, హెడ్ మాస్టర్ జె.పురుషోత్తం, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

గంగాధర,ప్రభాతవార్త..



ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిది ఒక వరమని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధ మండలంలోని గ్రామాల నిరుపేదలకు శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 18 మంది లబ్ధిదారులకు 4లక్షల 7వేల రూపాయలు పంపిణి చేసి మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రం వచ్చాక రాష్ట్రంలో పేదవారికి ఆపదలు వస్తే ఆదుకునేందుకు ముఖ్యమంత్రి తోడ్పాటు ఇస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సాగి మహిపాల్‌రావు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్లతో ప్రజలకు అండగా నిలుస్తున్న టీఆర్ఎస్ పార్టీ

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్లను ప్రజలకు అందిస్తూ వారికి అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్‌మండలాలకు సంబంధించిన కొత్తగా మంజూరైన ఆసరాపెన్షన్లను ఆయన లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75సంవత్సరాల పాలనలో అధిక శాతం కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేయటంతో పేదల బతుకులు కాలరాసారని ప్రజలను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తుందని వారి కష్టాలను ఏనాడు పట్టించుకోలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల



సొమ్మును దోచుకోని దాచుకోవటానికే సరిపోయిందని ఏనాడు వారి బాగోగులు చూడలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన వేతనంలో ఎంతమేరకు పేదలకు ఖర్చుచేస్తున్నాడో ఆలోచించా లన్నారు. పేదల కష్టాలను గుర్తించి వారి ఆకలి తీర్చాలనే సంకల్పంతో ఆసరాపెన్షన్లను ప్రవేశపెట్టి ప్రతి పేదవారికి అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. పేదవారి ఆకలితీర్చాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆసరా పెన్షన్లను అందించటంలో కొంత ఆలస్యమైన చివరికి ప్రజలకు ఆసరా పెన్షన్ అందించారని ఆయన అన్నారు. అయినను కొంత సాంకేతిక కారణంతో చాలామందికి పెన్షన్ మంజూరులో జాప్యం జరిగిందని అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఏనాడైతే పేదవాడు ఆసరా పెన్షన్‌కోసం ఎదురు చూడకుండా ఉంటాడో ఆనాడే మహ నీయులు కన్నకలలు సాకారమవుతాయని ఆయన అన్నారు. తనపైన ఎవరెన్ని అసత్యప్రచారాలు చేసినా తనకు ప్రజల అండదండలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మంథని జడ్పీటీసీ తగరం సుమలత, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో పాటు నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంకు స్థల పరిశీలన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



వినాయక నిమజ్జనంకు స్థల పరిశీలనను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ శనివారం పరిశీలించారు.పట్టణంలోని వినాయక నిమజ్జనాన్నికి మున్సిపల్ అధ్వర్యంలో మానేరు వాగులో స్థలం పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పురపాలక సంఘం అధ్వర్యంలో ప్రత్యేక నిధులను కేటాయించుకుని అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.మానేరు నది ఒడ్డున నిమజ్జన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రత్యేకంగా పార్కింగ్,ప్రత్యేక రహదారులను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.పోలీస్,రెవిన్యూ,అగ్నిమాపక శాఖ,ఆరోగ్య శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లులకు సిద్ధం చస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ్‌కుమార్,పట్టణ సిఐ అనిల్ కుమార్,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,ఎఈ వెంకటేశ్, కౌన్సిలర్ దేవదాస్,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి అమ్మే వ్యక్తుల ఇళ్లల్లో తనిఖీలు

**- 18 లీటర్ల నాటు సారాయి పట్టివేత**

**- ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు**

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని ఎక్సైజ్ సిఐ జి.గురవయ్య ఆదేశాల మేరకు మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నాటు సారాయి అమ్మే వ్యక్తుల ఇళ్లల్లో ఎక్సైజ్ ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 18 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని గ్రామానికి చెందిన ముగ్గురు నీరటి కరుణాకర్, తుమ్మల శ్రీనివాస్, చొప్పరి వెంకట రాములుపై కేసు నమోదు చేశారు. అనంతరం వీరిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ సాయి రాం తెలిపారు. తనిఖీల్లో సిబ్బంది శ్రీనివాస్, శ్యామ్ తదితరులున్నారు.

## ఆసరా పెన్షన్ పత్రాల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని 162 మంది నూతన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ పత్రాలను శనివారం మంథని ఎంపిడిఓ కార్యాలయంలో ముత్తారం గ్రామ ఎంపిటిసి సుదాటి రవీందర్ రావు, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ అందజేశారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మండలంలోని నూతన లబ్ధిదారులకు మంజూరైన పెన్షన్ పత్రాలను అందజేసినట్లు చెప్పారు. సంక్షేమానికి తెరాసా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కార్యక్రమంలో తెరాసా మండల యూత్ అధ్యక్షులు రాగుల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి పెయ్యాల కుమార్ ఉన్నారు.

## ఘనంగా వినాయక నవరాత్రులు

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు రంగంపేట, వన్‌పల్లి, శాంతినగర్, అడవి పదిర, బంజేరు, మద్దిమల్ల తదితర గ్రామాల్లో వినాయక నవరాత్రులు శనివారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. భక్తి శ్రద్ధలతో స్వామివారి పూజలను నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాలు స్వామివారి ప్రతిమలు జనాలను ఆకట్టుకుంటున్నాయి. భజనలు, దండియా ఆటలతో పల్లెలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

## లక్కారంలో ఉచిత వైద్య శిబిరం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ కె.కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు ఈ సందర్భంగా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి ఈ సందర్భంగా సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి చేతుల మీదుగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ లలిత, సూపర్ వైజర్స్ వీరేశ్, హెల్త్ అసిస్టెంట్స్ ఎం.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, ఎఎన్ఎంలు శోభారాణి, పుష్పలత, ఆశా ఎస్.కల్పన, రజిత, లత, శశికళ తదితరులున్నారు.

## వృద్ధులకు ఆసరాగా ప్రభుత్వం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వయస్సు పైబడ్డ వృద్దులకు రాష్ట్ర ప్రభుత్వం ఆసరాగా నిలుస్తోందని సర్పంచి భూక్య భారతి అన్నారు. వీర్నపల్లి మండలం భుక్యతండాలో శనివారం లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. వృద్దులు, బీడీకార్మికులు, నేత, గీత కార్మికులు, వితంతు, ఒంటరి మహిళలకు రూ. 2016, దివ్యాంగులకు రూ. 3016 అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి రమావత్ తిరుపతి, తెరాస మాజీ మండల అధ్యక్షుడు శ్రీరాంనాయక్, నాయకులు తులసీరాం, రాములు పాల్గొన్నారు.

## తండాల్లో ఘనంగా సేవాలాల్ నవరాత్రి వేడుకలు

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలంలోని గిరిజన తండాల్లో సేవాలాల్ నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మహిళలు, యువతులు బంజారా పాటలకు నృత్యాలు, యువకుల భజనలతో తండాల్లో సంబరాలు అంబరా న్నంటు తున్నాయి. సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం జవహార్‌లాల్‌నాయక్‌తండాలో సర్పంచి శ్రీనివాస్, రవినాయక్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం చోప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని పంక్షన్ హాల్‌లో సర్వేపల్లి రాధాకిషన్ జయంతిని పురస్కారించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ముఖ్య అతిథిలు చోప్పదండి ఎమ్మెల్యే సంకే రవిప్రకాష్,జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ,హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయంలో ప్రవేటు ఉపాధ్యాయులను ప్రభుత్వం అదుకోవడడం జరిగిందని గుర్తు చేశారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో గోప్పది అని అన్నారు. తల్లిదండ్రుల తరువాత గురువుని పూజించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు న్యాణమైన విద్యాను అందించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కృషి చేయాలని అన్నారు.అనంతరం 20మంది ఉపాధ్యాయిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రస్మా అధ్యక్షుడు యాదగిరి శేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు తోట అగయ్య,పట్టణ అధ్యక్షుడు చక్రపాణి,రాష్ట్ర ఈసి మెంబర్ మారం వేణుగోపాల్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,గణేష్, కిరణ్,రాజిరెడ్డి,శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన కమాన్‌పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని జిల్లా స్థాయి ప్రైమరీ పాఠశాల స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో కమాన్‌పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. అథ్లెటిక్స్ పోటీల్లో 7 బంగారు పతకాలు, 5 వెండి పతకాలు, 4 కాంస్య పతకాలను విద్యార్థులు సాధించగా మండల విద్యాధికారి సంపత్ రావు వారిని శనివారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అభినందన సభలో అభినందించారు. జిల్లా స్థాయిలో 16 పతకాలు సాధించిన పాఠశాలకు కమాన్‌పూర్ మండలానికి పేరు సంపాదించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కె.క్రిష్ణను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు జి.రమేష్, ఎస్.శాంతి, జీనత్, ఎం.సతీష్, కె.మాధవి, ఈ.ఉమామహేశ్వరీ తదితరులున్నారు.

## సామాజిక సేవలో డాక్టరేట్ అందుకున్న కుమ్మరి శంకర్

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కుమ్మరి శంకర్ కరోనా విపత్కర సమయంలో ప్రజలకు తాను చేసిన సామాజిక సేవలకు గాను డాక్టరేట్‌ను అందుకున్నారు. తమిళనాడులో జరిగిన ఆసియా కల్చర్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు ్స వారి ఆధ్వర్యంలో చీఫ్ గెస్ట్ డాక్టర్ కెఏ.మణికరన్ చేతుల మీదుగా సోషల్ సర్వీస్ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ పలు సామాజిక సేవలో నేను చేసిన సేవలను గుర్తించి నాకు గౌరవ డాక్టరేట్ అందించిన ఆసియా కల్చరల్ ఫౌండేషన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వీఆర్ఏలకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త :



గత 40 రోజులుగా వీఆర్ఏలు చేస్తున్న దీక్షలో భాగంగా శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో వీఆర్ఏల దీక్షకు తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని సీఎం కేసీఆర్ తానే స్వయంగా ప్రకటించి గత రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు వారి సమస్యలపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గతంలోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సంఘీభావం ప్రకటించారని తెలిపారు. 41 రోజులు గడిచినా వారిని పట్టించుకోకపోవడంపై వీఆర్ఏలు భవిష్యత్తులో వారి న్యాయమైన డిమాండ్ల కోసం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా వారికి బిజెపి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, బిజెపి నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, గడ్డమీది శ్రీనివాస్, పిన్నింటి హన్మాండ్లు, బిళ్ళ కృష్ణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ సేవా రత్న అవార్డుకు ఎంపికైన డా.రాజేంధర్ పటేల్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సెప్టెంబర్ 10న స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఇండియన్ ఇం డిపెండెన్స్, ఇంటర్నే షనల్ యూత్ డే సంబురాల్లో భాగంగా 75సం.ల స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని నిర్వహిస్తున్న అవార్డుల ప్రదానోత్సవంలో మల్లాపూర్ మండలంలోని పాతదాం రాజ్‌పల్లి గ్రామానికి చెందిన కేసరి ఫ్యాషన్స్ అధినేత డా.సుతారి రాజేంధర్‌ను భారతీయ సేవారత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్, చైర్మెన్ డా.ఆకుల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నాంపల్లిలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటి విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపికైన సందర్భంగా రాజేంధర్‌కు మిత్రులు, పలువురు అభినందనలు తెలిపారు.

## పేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

రామడుగు, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత భరోసా అని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం మండలానికి చెందిన 23 మంది లబ్దిదారులకు 7,81,000 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, లబ్దిదారులున్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**-అతివేగంతో కుటుంబాలు వీధి పాలవుతాయి**

**-మెట్‌పల్లి మెజిస్ట్రేట్ వినిల్ కుమార్**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగంతో కుటుంబాలు వీధి పాలవుతాయని మెట్‌పల్లి మున్సిప్ జడ్జి వినిల్‌కుమార్ తెలిపారు. శనివారం మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో మండల లీగల్ సర్వీస్ పర్యవేక్షణలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించగా ఇట్టి సదస్సుకు మెట్‌పల్లి మెజిస్ట్రేట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి కోర్టు నుండి పాతబస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్ళగా బస్టాండ్ వేదికపై మెట్‌పల్లి




మెజిస్ట్రేట్ మాట్లాడుతూ 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని తల్లిదండ్రులు కూడా పిల్లలకు వాహనాలపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు నూతన మోడల్ వాహనాలు ఇచ్చి తల్లిద ండ్రులు సంబరపడటం కాదని వారు ఏవిధంగా నడుపుతున్నారో అవగాహన చేసుకోవాలని అలాగే 18సం.ల లోపు పిల్లలకు ఎవరైనా బైకులు ఇచ్చిన అట్టి వాహనంపై, వాహన యాజమానిపై కేసు నమోదు అవుతుందని అలాగే నడిపిన వారిపై కూడా కేసు నమోదు అవుతుందని తెలిపారు. ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులు గమనించి 18సం.ల లోపు విద్యార్థులకు, పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. వాహనంకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండలాని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో సిఐ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింబాద్రి, న్యాయ వాదులు తెడ్డు ఆనంద్, ఎస్సై ్స సదాకర్, న్యాయవాదులు మగ్గిడి వెంకటనర్సయ్య, వెంకటస్వామి, ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, దయాకర్, వర్మ, గంగాధర్, రమేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాలి

**- జడ్పిటిసి నాగం కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త :



విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని చందుర్తి జడ్పి టిసి నాగం కుమార్ అన్నారు. జోగాపూర్ ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ముద్దిన హాళి కర్ణాటక వారి ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. రాజన ్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ మండలంలో ట్రస్టు బోర్డు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో కోనరావుపేట, చందుర్తి మండలాల్లో విస్తరింపజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మ్యాకల గణేష్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్, ఎస్ఎంసి చైర ్మన్ బోర్గాయ తిరుపతి, సింగిల్విండో డైరెక్టర్ నాగం శ్రీనివాస్, మ్యాదరి ఇందిర మనోహర్, డాక్టర్ వనపర్తి సతీష్, నాగం ఎల్లయ్య, మహమ్మద్ షాదిక్, నాగం కుంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్విన్ ట్రీ పాఠశాలలో గణపతి ఉత్సవాలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని స్థానిక అర్విన్ ట్రీ పాఠశాలలో మట్టి వినాయకుడి విగ్రహానికి విశేషలు పూజలు నిర్వహించారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మిలు మాట్లాడుతూ పర్యావరణ రక్షణకై గత దశాబ్దాలుగా మట్టితో వినాయకున్ని ప్రతిష్టించడం జరుగుతోందన్నారు. విధ్యార్థుల భజన కార్యక్రమం ఆకట్టుకుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణకు జ్ఞాపిక అందజేత

రామడుగు, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు ఎల్ రమణను గోపాల్‌రావు పేట పద్మశాలి సంఘం నాయకులు శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుంగు సుధారాణి, మాజీ శాసనసభ్యులు చిరుత ప్రభాకర్, కరీంనగర్ పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు వాసాల రమేష్, గోపాల్‌రావుపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొలిపాక మల్లయ్య, యువజన సంఘం అధ్యక్షుడు అలువాల విష్ణు, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు సిరిపురం సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి కొలిపాక మల్లేషం, కోశాధికారి మచ్చ లచ్చయ్య, జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక కమలాకర్, యువజన సంఘం సభ్యులు కొలిపాక అజయ్ కుమార్ తదితరులున్నారు.

## విద్యా విధానం లేని తెలంగాణ ప్రభుత్వం

**-అగమౌతున్న ప్రభుత్వ హాస్టళ్ళు**

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగారెడ్డి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం కారణంగా ప్రభుత్వ విద్యకు ప్రేతకళ, ప్రైవేట్ విద్యకు లక్ష్మి కళ వచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొన్ని పాఠశాలలో పాఠ్యపుస్తకాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వహించడం సిగ్గు చేటని చట్టాన్ని వెంటనే తీసుకవచ్చి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజుల పెంపును నియంత్రించాలన్నారు. ఆధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కెజి టు పిజి ఉచిత విద్య ఉత్తమాటలేనని ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని సాంఘిక సంక్షేమ హస్టల్‌లు సంక్షోభ హాస్టల్‌గా మారాయని హస్టల్‌లో నాణ్యమైన భోజనం కల్పించాలని తెలంగాణ రాష్ట్రంలో విద్యా విధానం పూర్తిగా భ్రష్టు పట్టిందని, మంత్రులు, ఎమ్మెల్యేల యూనివర్సిటిలు, విద్యాసంస్థలు మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నాయని రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు.

## దళిత ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు సర్కారు అన్యాయం

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో నెగెటివ్ మార్కులు పెట్టడమే గాకుండా రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని కెవిపిఎస్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ విధ్యార్థులకు రిజర్వేషన్ ప్రకారం ప్రత్యేక రాయితీతో మార్కులు ఇవ్వాల్సి ఉండగా ఓసి, బిసి, ఎస్సీ, ఎస్టీలను అందరికీ ఒకేగాటిన కట్టి మార్కులు ఇవ్వడం అన్యాయమన్నారు. ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయడంలో గందరగోళం సృష్టించి విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతోందన్నారు. సుమారు 6 లక్షల మంద అభ్యర్థులు ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలు వ్రాయగా నెగెటివ్ మార్కులు పెట్టడం వల్ల 4 లక్షల మంది ఈవెంట్స్ మెయిన్స్‌కు రాలేరని చెప్పారు. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 40 మార్కులకు కటాఫ్‌కు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అభ్యర్థులు కోర్టు మెట్లు ఎక్కి న్యాయమూర్తులతో ప్రాదేయపడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గందరగోళానికి స్వస్తి పలికే విధంగా పాత పద్ధతుల్లో కటాఫ్ కొనసాగించాలని, నెగెటివ్ మార్కులు రద్దు చేయాలని, రిజర్వేషన్లకు తూట్లు పొడవకుండా అభ్యర్థులకు అన్యాయం జరగకుంఆ చూడాలని కోరారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న భార్య భర్తల అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ రాహుల్ హెగ్డే**

*సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :*

గత కొంతకాలంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న భార్యభర్తలు ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం మీడియా ఎదుట వివరాలు వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో గత నెల 14న ఉప్పుగడ్డవీధిలోని ఏనుగుల మనోహర్‌రెడ్డి అనే వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోని 31.8 తులాల బంగారం, 32.5 తులాల వెండితో పాటు 11,500 నగదు దొంగిలించిన ఘటనలో బాధితుని ఫిర్యాదు మేరకు పట్టణ సిఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సిసి ఫుటేజ్ మరియు ఇతర నమ్మదగిన



సమాచారంతో దొంగతనానికి పాల్పడిన భార్యభర్తలు తాళ్లపెల్లి ధనలక్ష్మి, ప్రసాద్‌లను గుర్తించి అత్యంత చాకచక్యంగా శనివారం నాడు వారిని బట్యాన్‌పల్లిలోని వారి నివాసంలో పట్టుకొని వారి వద్ద నుండి వేములవాడలో ఇంటిలో దొంగిలించిన 31.8 తులాల బంగారం, 32.5 తులాల వెండితో పాటు 11,500 నగదు స్వాధీనం చేసినట్లు తెలిపారు. అలాగే వీరిద్దరు గత సంవత్సరం మే 4వ తేదీన రుద్రవరం గ్రామంలో రాత్రి సమయంలో బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లగా వాటిలో అందాజ 6 తులాల బంగారం, ఆభరణాలను స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. గతంలో వీరు విజయవాడ, మంచిర్యాలలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ప్రజలు ఎవరూ కూడా ఇంట్లో అధిక మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు పెట్టుకోవద్దని, బ్యాంకులో భద్రపరుచుకోవాలన్నారు. ఇంటి యజమానులు ఎక్కువ రోజులు బయట ప్రయాణాలకు వెళ్లినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేజ్ పోలీసు అధికారికి, ఇంటిపక్కన ఉన్న స్థానికులకు సమాచారం అందించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ముఖ్యమని ప్రతిఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, ఎస్ఐ రమేష్, పోలీస్ కానిస్టేబుల్ రాజేందర్, సునీత పాల్గొన్నారు.

## స్వచ్ఛ గురుకుల్ గోడ పత్రికలను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్

*మానకొండూర్, ప్రభాతవార్త:*



మండలంలోని దేవంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ గురుకుల్ గోడ పత్రికల ను జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమఅగర్వాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 269 తెలంగాణ సాంఘీ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 5నుండి 11వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఓ దేవంపల్లి ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్‌రెడ్డి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డులు అందజేత

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో 63 మంది లబ్ధిదారులకు పెన్షన్ ప్రోసీడింగ్ గుర్తింపు కార్డులను సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. సర్పంచ్ సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చిన ప్రతి ఒక్క స్కీమ్‌ను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, సెక్రటరీ ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, నెల్లి శంకరమ్మ, పొగుల రమేష్, రేగుల శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావును తొలగించాలి

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పత్రికా సమావేశంలో బత్తుల లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం దవాఖానలో కుటుంబ నియంత్రణ చికిత్స కోసం ప్రభుత్వ డాక్టర్లు ఆపరేషన్ చేస్తే నలుగురు మహిళలు చని పోయారని అన్నారు. మిగితా 30 మంది ఇన్ఫెక్షన్‌తో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే చనిపోవడం జరిగిందని రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి హరీష్‌రావు ప్రభుత్వ ఆసుపత్రులపై పర్యవేక్షణ లేకపోవడంతో ఇలా జరిగిందని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి హరీష్‌రావును మంత్రి పదవి నుండి తక్షణమే భర్తరఫ్ చేయాలని చనిపోయిన కుటుంబాలకు యాభై లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలని దవాఖానలో చికిత్స పొందుతున్న వారికి పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి**

*తిమ్మాపూర్, ప్రభాతవార్త:*





తిమ్మాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో తిమ్మాపూర్ ఎస్సై ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌ఎండి పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. గణేష్ మండపాల వద్ద నిత్యం కమిటీ సభ్యులు బాధ్యులు ఉండాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలని, కమిటీ నిర్వాహకులు ఏమైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సుచించారు. 24గంటలు గణేష్ వద్ద ఇద్దరు సభ్యులు తప్పని సరిగా ఉండాలని చెప్పారు. గణేష్ మంటప నిర్వాహకులు పబ్లిక్ ప్లేస్ ఐతే సంబంధిత అధికారుల వద్ద ప్రైవేటు ప్లేస్ ఐతే ఓనర్ వద్ద తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. గణేష్ మండపం పేరు అధ్యక్షుని పేరు మొబైల్ నంబర్ సంతకం తదితర వివరాలు పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ జితేందర్**

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*




ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలిఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ జితేందర్ అన్నారు.శనివారం ఎస్‌కెఎన్‌ఆర్‌ఎస్‌రావు బిఈడి కళాశాలలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు సూచనలతో ట్రాఫిక్ నిబంధనలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి జితేందర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించరాదని,వాహనం నడిపేవారు తప్పక లైసెన్స్ పొంది ఉండాలని,హెల్మెట్ ధరించాలని,సీటు బెల్టు ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించడమే కాకుండా అవగాహన లేని వారికి చట్టాల గూర్చి తెలియజేయాలని అన్నారు.మైనర్లకు వాహనం ఇవ్వరాదని,జరిగే పరిణామాలకు తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని,అంతే కాకుండా ప్రమాద తీవ్రతను బట్టి చట్టపరంగా తల్లిదండ్రులు సైతం శిక్షార్హులేనని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం ప్రభాకర్,సీనియర్ న్యాయవాది ఎస్సి సుబ్రహ్మణ్యం,చంద్రశేఖర్,సురేష్‌తో పాటు కళాశాల కరెస్పాండెంట్ ఎంవి నరసింహా రెడ్డి,సామాజిక కార్యకర్త డా.రాజగోపాల్‌చారి,ప్రిన్సిపల్ హర ఓం ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ తిరుపతి,ఆధ్యాపక బృందం క్యాతం వేణుగోపాల్, అశోక్, సిరిసిల్ల రాజేంద్ర శర్మ సాహితి, లక్ష్మి,వనిత, చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు. వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలోని విజేతలను న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## బిసి విద్యార్థుల విదేశీ విద్య ఉపకార వేతనానికి దరఖాస్తుల ఆహ్వానం

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గాజుల నాగరాజు శనివారం పత్రిక ప్రకటనలో తెలియజేస్తూ వెనుకబడిన తరగతుల బిసి విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చది వేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం అందిస్తున్న జ్యోతిబాపూలే విదేశీ విద్య నిధి కింద ఉపకార వేత నానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సెప్టెంబరు 30 వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చునని కుటుంబ వార్షిక ఆదాయం రూ.5లక్షల లోపు ఉండి డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఒక కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈ పథకానికి అర్హులని,ఈ పథకం కింద ఒక్కో విద్యార్థికి 20 లక్షల వరకు లబ్ది చేకూరుతుందని అన్నారు.ఈ పథకానికి ఎంపికైన విద్యా ర్థులు అమెరికా, బ్రిటన్,ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్,జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్ దక్షిణ కొరియా దేశాలలో చదువుకోవచ్చని గాజుల నాగరాజు తెలిపారు.

## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ

*సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :*



రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం రోజున వినాయక మండపంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని, ఎలాంటి విఘ్నాలు లేకుండా తాము మొదలు పెట్టిన పనులు పూర్తయ్యేట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చం ద్రయ్య, ఆర్ఐలు కుమారస్వామి, యాదగిరి, సిఐ ఉపేందర్, లింగమూర్తి, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఢీకొన్న రెండు ఆర్టీసీ బస్సులు

*మల్యాల, ప్రభాత వార్త:*

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలో మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో కొండగట్టు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి రెండు ఆర్టీసీ బస్సు లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికి ప్రమాదం జరగలేదు. కాగా హైదరాబాద్ నుండి జగిత్యాలకు వస్తున్న లగ్జరీ బస్సు, వరంగల్ వైపు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సు ఎదురెదురుగా ఢీకొనడం వల్ల బస్సుల అద్దాలు పగిలి నష్టం వాటిల్లింది. కాగా ఇంత వరకు ఎవరు పోలీసులకు ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## పారమిత విద్యాసంస్థలలో ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు ప్రారంభం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:



స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో దాదాపుగా 400 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొననున్నారని పాఠశాల డైరెక్టర్ రశ్మిత తెలిపారు. ఈ క్రీడా పోటీలలో భాగంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు త్రో బాల్, క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఎప్పుడు బోధనతో తీరిక లేకుండా ఉండే ఉపాధ్యాయులు క్రీడా పోటీలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. క్రీడా పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకకు ఉపాధ్యాయ దినోత్సవం రోజున బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, వియయం ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, ప్రిన్సిపాల్స్ సంజయ్ భట్టాచార్య, ఆనంద్ కమలాకర్, ప్రశాంత్, శ్రీకర్, కవిత ప్రసాద్, శర్మిష్ట, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్, సిపి

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి ఇ.వి. వేణుగోపాల్‌ను శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## వ్యాధుల ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

### స్టాండింగ్ కమిటీ సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్టమధు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పకడ్బందీ పారిశుద్ధ్య చర్యలు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని జడ్పీ చైర్మన్ పుట్టమధు అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దపల్లి జడ్పీ కార్యాలయంలో ఫైనాన్స్ ప్లానింగ్, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, గనుల అభివృద్ధి పనుల సంబంధిత అంశాలు, పనుల పురోగతిపై అదికారులతో సమావేశం నిర్వహించారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద జిల్లాలో ఎంపిక చేసిన 191 పాఠశాలల్లో రూ.2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కెసిఆర్ కిట్ల పంపిణీ, ఉప ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణ పనులు, తదితర అంశాలపై జడ్పీ చైర్మన్ సమీక్షించారు. జడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుక, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీఆర్‌డివో శ్రీధర్, డిఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్, డీఈవో మాధవి, పంచాయితీరాజ్ఈఈ మునిరాజ్, జడ్పీటీసీలు రామ్మూర్తి, సుమలత, నారాయణ, లక్ష్మి నర్సయ్య, పద్మజ, తిరుపతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మారూవండ్ల దివాకర్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించినఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండల తిప్పన్నపేట్ గ్రామ టిఆర్ఎస్ మహిళ నాయకురాలు భారతపు వజ్రమ్మ చెల్లె కొడుకు, సారంగాపూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన జక్కుల సందీప్ శనివారం తిప్పన్నపేట గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట నాయకులు ములాసపు మహేష్, శేఖర్, హైదర్‌పల్లి సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ గంగాధర్, బాల పల్లి ఉపసర్పంచ్ గంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

## యాదవుల సంక్షేమ కోసం కేసీఆర్ కృషి

### -ఎంపీపీ చంద్రయ్యగౌడ్

కోనరావుపేట, ప్రభాతవార్త



యాదవుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అన్నారు. శనివారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో నిర్మిస్తున్న సామూహిక గొర్రెల షెడ్లలను టీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పెంపకందారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 42 షెడ్లను నిర్మించడం జరిగిందన్నారు. ఈ నిర్మాణం షెడ్‌లను త్వరగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట సర్పంచ్ కదిరే శ్రీనివాస్, ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ, ఎపీవో శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, మల్లయ్య, యాదవ కులస్తులు ఉన్నారు.

## దళిత గిరిజన అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ సెలక్షన్లలో అన్యాయం

### తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలలో నెగెటివ్ మార్కులతో ప్రశ్నాపత్రాలు ఇవ్వడం వల్ల దళిత, గిరిజనుల విద్యార్థులకు నష్టం జరిగే అవకాశముందని, గతంలో నిర్వహించినట్లుగానే నియామకాలు నిర్వహించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రత్యేకంగా పరీక్షలలో మార్కులలో రాయితీ ఇవ్వాల్సి ఉందన్నారు. కటాఫ్ మార్కులుతగ్గించకుండా వెయిటేజీ మార్కులు ఇవ్వకపోవడం వలన అన్యాయం జరుగుతుందన్నారు. ప్రశ్నాపత్రంలో 22 ప్రశ్నలు తప్పుగా ఉన్నాయని, వాటికి ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. తక్షణమే ఎస్సై కానిస్టేబుల్ ప్రక్రియలో జరిగిన తప్పులను సరిచేసి గతంలో నిర్వహించినట్లుగానే నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బోడా మోహన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్‌పతి నాయక్, నగర ప్రధాన కార్యదర్శి గుగులోతు, రవీందర్ నాయక్ తదితరులున్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ శాఖ అవగాహన

### తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల నిర్వహకులతో శనివారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్‌లో శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపర చర్యలు తప్పవని, ప్రతీ వినాయక విగ్రహాన్ని జియో టాగింగ్ చేయడం జరిగిందని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దాస సుధాకర్, పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కాజ్‌వే మరమ్మతులో కమీషన్ల కక్కుర్తా..!

### -వెంకట్రావుపేట-బావుసాయిపేట మూలవాగు పై నాణ్యతలేని పనులు

### -కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుల డిమాండ్

కోనరావుపేట, ప్రభాతవార్త



రెండు నెలలుగా రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు ఉండగా, మూలవాగు పై చేపట్టిన కాజ్‌వే మరమ్మతులో కమిషన్ల కక్కుర్తికి పాల్పడతరాని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు మండలి పడ్డారు. శనివారం మండలంలోని వెంకట్రావుపేట-బావుసాయిపేట గ్రామాల మధ్య ఉన్న మూలవాగు పై కాజ్‌వే మరమ్మతుల పనులను బీజేపీ నాయకులతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సురేందర్‌రావు మాట్లాడుతూ మండలంలోని మూలవాగు పరివాహక గ్రామాల పై నిర్మించిన అన్ని కాజ్‌వేలు కొట్టుకుపోయాని అన్నారు. దీంతో మండల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. తాత్కాలిక మరమ్మతుల కోసం కాజ్‌వేలకు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేస్తే, మూలవాగులో ఉన్న ఇసుకతోనే మరమ్మతులు చేపడితే, నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులే నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, ఇసుకతో కాజ్‌వే మరమ్మతులు చేపడితే అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా అధికార పార్టీ నాయకులు అధికారులను బెదిరింపు చర్యలు చేపట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నాణ్యత ప్రమాణాలు పాటించి, మరమ్మతులు చేసేలా అధికారులు చర్యలు తీసుకోకపోతే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతమన్నారు. ఆయన వెంట నాయకులు రామచంద్రం, సురేష్, బొల్లారం తిరుపతి, మోహన్, దుర్గం తిరుపతి, పర్శరాములు, ముష్ణం శ్రీనివాస్, మానుక పర్శరాములు, రజనీకాంత్, కార్యకర్తలు ఉన్నారు.

## సంతోషినగర్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

చిగురుమామిడి, ప్రభాతవార్త



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విగ్రహ మండపాల్లో కుంకుమ పూజలతో బాటుగా భక్తులకు నిత్య అన్నదానాలు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో బాటు భజనలు కూడా చేస్తున్నారు. శనివారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలోని సంతోషినగర్ యూత్, పోటు సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు అయిదు వందల మంది భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భోజనాలు తిన్నారు. ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, ఉపసర్పంచ్ ముక్కెర పద్మ-సదానందం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు జక్కుల రవీందర్, బోయిని శ్రీనివాస్, గోలి బాపురెడ్డి, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ముక్కెర సదానందం, కారోబార్ గొల్లపల్లి సత్యం, యూత్ సభ్యులు పెనుకుల అనిల్, నిలిగొండ రఘు, నిలిగొండ శివాంజనేయులు, బుర్ర రాజు, నోముల శ్రీనివాస్, రాము, వెంకటేష్, చక్రి, బండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## 21 ఉచిత కంటి ఆపరేషన్ లు చేసినఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పరిధిలోని 21 మంది నిరుపేదలకు ఆపి రోటరీ క్లబ్, జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, బీర్‌పూర్ మండల పార్టీ ఉపాద్యాక్షులు శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, డా.విజయ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి డివిజన్‌లో అడ్డు అదుపు లేకుండా వడ్డీ వ్యాపారం

**- డివిజన్‌లో కోట్లల్లో ఆర్థిక లావాదేవిలు - ప్రభుత్వ ఆదాయానికి గండి**

**- పట్టణంలో యథేచ్ఛగా వడ్డీ వ్యాపారం**

**- దందాలో పలువురు రాజకీయ నాయకులు ?**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** సామాన్య ప్రజలే వారి లక్ష్యం, వారి అవసరాలే వారికి ప్రాధాన ఆయుధం. ఎదుటి వారి ఆర్థిక ఇబ్బందే వడ్డీ వ్యాపారులకు వరంగా మారాయి. వెరసి మెట్‌పల్లి డివిజన్‌లో వడ్డీ వ్యాపారుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. అత్యవసర సమయంలో తీసుకున్న అప్పు శక్తికి మించి వడ్డీ కడుతూ భౌతికంగా, మానసికంగా, ఆర్థికంగా కుంగిపోతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. మెట్‌పల్లి డివిజన్‌లో డైలీ, వీక్లీ ఫైనాన్స్, నెలవారి వడ్డీలు ఇలా పేరు ఏదైనా నడ్డి విరిచే వడ్డీలతో సామాన్యులకుటుంబాలకు నరకం చూపిస్తున్న సంఘటనలు కోకొల్లలు. ఈ దందాలకు అనాధికారికంగా చిట్టి పాటలు సైతం తోడవుతున్నాయి. ఆయా దందాలో కోట్లల్లో ఆర్థిక లావాదేవిలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అధికారికంగా ఎవరు అడిగేవారు లేరనే ధైర్యంతో దందా రాయుళ్ళు ఇష్టానుసారంగా వడ్డీలను వసూలు చేయడం మెట్‌పల్లి ప్రాంతంలో సర్వ సాధారణమైంది. పరువు కోసం ఫిర్యాదులు చేయకపోవడంతో వడ్డీవ్యాపారులు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది.



**పేరు ఏదైనా దోపిడి మాత్రం వసూల్...:** మెట్‌పల్లి డివిజన్‌లో నివసించే వారిలో అత్యధిక శాతం నిరుపేదలు, సామాన్యులు, మధ్యతరగతి వర్గాల ప్రజలే ఎక్కువగా ఉన్నారు. వీరు ఆర్థిక అవసరాల కోసం వీక్లీ ఫైనాన్స్, డైలీ ఫైనాన్స్, నెలవారి వడ్డీ తదితర పేర్లతో డబ్బులు వడ్డీకి తీసుకుంటున్నారు. దీని ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు 15 నుండి 20శాతం వడ్డీ వసూలు చేస్తూ సామాన్యుల ఆర్థిక ఇబ్బందులను సొమ్ము చేసుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డైలీ ఫైనాన్స్‌లో 10వేలు కావాల్సి వస్తే 8వేలు ఇచ్చి ప్రతి రోజు 100చొప్పున 100రోజుల్లో రూ.10వేలు వసూలు చేస్తారు. అదే 10వేలు మొత్తం అవసరం ఉంటే రోజుకు 120చొప్పున వందరోజులు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా నెలవారి ఫైనాన్స్‌లో రూ.50వేలు తీసుకుంటే నెలకు రూ.65000చొప్పున పది నెలలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధంగా వడ్డీల పేరుతో సామాన్యుల నడ్డి విరుస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ఇటీవలి కాలంలో రోజురోజుకు పెరుగుతున్న వడ్డీ వ్యాపారం అగడాలకు అంతే లేకుండా పోయింది. మెట్‌పల్లి డివిజన్ పరిధి నుండి అనేక మంది ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్తుంటారు. దీన్ని ఆసారాగా చేసుకుని వడ్డీ వ్యాపారులు ఆధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి సైతం ఇక్కడికి వచ్చే అమాయక ప్రజలకు ఆధిక వడ్డీలకు ఋణాలు ఇచ్చి వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారు. దీనికి కొందరు బడా బాబులు, రాజకీయ నాయకులు సైతం తమ సహచార వ్యాపారులకు లక్షల రూపాయాలు ఇచ్చి రోజు వేలల్లో వడ్డీ వసూలు చేస్తున్నట్లు ప్రచారం ఉంది. ఇదిలా ఉండగా అప్పు వసూలు చేసేందుకు వచ్చే వ్యక్తులు దురుసుగా ప్రవర్తించడంతో పాటు అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

**దందాలో ప్రధాన రాజకీయ నాయకుల పాత్ర...:** ఈ వడ్డీ వ్యాపారం దందాలో కొందరు ప్రధాన రాజకీయ నాయకులు ఉన్నట్లు సమాచారం. సదరు నాయకులు ఎన్నిక చేసుకున్నా కొందరితో ఆధిక వడ్డీలకు ఇచ్చి ధనార్జనే ధ్యేయంగా వడ్డీలు వసూలు చేస్తున్నారానే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నట్లు సమాచారం. వారిని ప్రశ్నించే వారే లేరని పలువురు బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్న పట్టించుకునే వారే లేరు. ఆదిక వడ్డీలకు అప్పులు ఇచ్చి వాటిని వసూలు చేసే క్రమంలో వడ్డీ వ్యాపారులు జులుం విధిలిస్తున్న సంఘటనలు పట్టణంలో గతంలో అనేకం జరిగాయి.

**కోట్లల్లో ఆనాధికారిక చిట్టీల వ్యాపారం...:** మెట్‌పల్లి పట్టణంలో అనాధికారిక చిట్టీల వ్యాపారం కోట్లల్లో సాగుతుందని విమర్శలు ఉన్నాయి. రూ.50వేల నుండి 20లక్షల వరకు వివిధ రకాల చిట్ ఫండ్స్ గ్రూపులు అనాధికారికంగా నడుస్తున్నాయి. తెలంగాణాలో ఆనాధికారికంగా చిట్ ఫండ్స్ నిషేధం ఉన్నప్పటికి మెట్‌పల్లి డివిజన్‌లో జోరుగా సాగుతుంది. ఈ వ్యాపారంలో కొందరు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, రాజకీయ నాయకుల కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో పాత బస్టాండ్ ఏరియాలో ఓ వ్యాపారి అనాధికారిక చిట్ వ్యాపారం నిర్వహించి రూ.2కోట్లకు పైగా సొమ్ము ఎగనామం పెట్టిన సంఘటన జరిగింది. ఓ వ్యాపారి బంగారం పెట్టుకుని వడ్డీకి రూపాయలు ఇచ్చి తాను ఏ బంగారం పెట్టుకుని డబ్బులు ఇవ్వలేదని గొడవ పెట్టిన సంఘటన కూడా జరిగింది. అలాగే పట్టణంలోని ఓ కాలేజిలో ఓ మహిళ చిట్స్ పేరుతో లక్ష రూపాయలు ఎగనామం పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. యువకులు వడ్డీ వ్యాపారుల దగ్గర ఆధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు కొల్పోయి తిరిగి డబ్బులు కట్టలేక పోవడంతో వడ్డీ వ్యాపారులు ఆ యువకుల తల్లిదండ్రులను నిలదీయడంతో ఆ కుటుంబాల్లో గొడవలు సైతం జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

### ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం : మెట్‌పల్లి సిఐ శ్రీనివాస్

ఆర్థిక లావాదేవిల విషయంలో ఎవరికైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని మెట్‌పల్లి సిఐ ఎల్.శ్రీనివాస్ తెలిపారు. ఫిర్యాదు చేసే _ విచారణ చేపట్టి చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పిహెచ్‌డీలో గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ రమ్య శ్రీ



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంటలో పట్టణానికి చెందిన డాక్టర్ కాసం రమ్యశ్రీ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఎంటమాలజీ డిపార్ట్‌మెంట్‌లో పిహెచ్‌డీలో గోల్డ్ మెడల్ సాధించారు. యూనివర్సిటీ 8వ వార్షికోత్సవంలో వర్సిటీ ప్రొఫెసర్లు రయ్యశ్రీకి గోల్డ్ మెడల్ అందించి శాలువాతో సత్కరించారు. ప్రస్తుతం రమ్యశ్రీ వరంగల్ ఎస్ఆర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇంట్లో తల్లిగా, కాలేజీలో ఉపాధ్యాయురాలిగా తన బాధ్యతలను నిర్వహిస్తూనే పట్టుదలతో చదివి పిహెచ్‌డీలో గోల్డ్ మెడల్ సాధించడం గొప్ప విషయమని పట్టణ ప్రముఖులు రమ్యశ్రీని అభినందిస్తున్నారు. ఆమె విజయంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రమ్యశ్రీ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆడపిల్ల పుట్టిందంటే ఇంటికి మహాలక్ష్మీ

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమఅగర్వాల్ - కరీంనగర్ లైన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం**



**మానకొండూర్, ప్రభాతవార్త:** ఆడపిల్ల పుట్టిందంటే ఆఇంటికి మహాలక్ష్మి వచ్చిందని తల్లిదండ్రులు అదృష్టంగా భావించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమఅగర్వాల్ అన్నారు. శనిశారం మానకొండూర్ మండల కేంద్రంలోని పద్మావతి కళ్యాణ మండపంలో ఐసీడీఎస్, కరీంనగర్ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 50సంవత్సరాలు లయన్స్‌క్లబ్ పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలో గర్భిణీలకు సాముహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమఅగర్వాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందించే ప్రతి సేవలను వినియోగించుకోవాలన్నారు. లోప పోషనతో ఏఒక్క గర్భిణీ బాలింతలు పిల్లలు ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మహిళలు గర్భవతి అయినప్పటినుండి పిల్లలు పుట్టేవరకు ప్రభుత్వ ఆసుపత్రి సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ చేయించుకోవాలని సూచించారు. పిల్లలు పుట్టినప్పటినుండి రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు, వైవిద్యపు ఆహారం తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భవతులు కిశోర బాలికలు ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలని అనేమియా లోపాన్ని అధిగమించాలన్నారు. కరీంనగర్ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గర్భిణీలకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, ట్రైన్ కలెక్టర్ లెనిన్, జెడ్పీసీఈవో ప్రియాంక, సులోచన, శ్యామ్‌సన్, కవితమధు, ఉమ్మడి జిల్లా గవర్నర్ లయన్ చిదుర రమేష్, లైన్స్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు విధ్యాసాగర్, ట్రెజర్ కిషన్, లయన్స్ క్లబ్ సభ్యులు రాజ్, మునీందర్, రాంబాబు, ఎంపీడీవో దివ్యదర్శనరావు, తాహసీల్దార్ లక్ష్మారెడ్డి, డాక్టర్ వినీత, డిడబ్ల్యూ ఓ.సబిత, ఏసీడీపీ ఓ సరస్వతి, అరవింద, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ వెంకటలక్ష్మి, రాజశ్రీ, ఇందిరా, శ్రీలత,, ఇస్రాత్ మహిళలు పాల్గొన్నారు.



## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ ఇవి వేణుగోపాల్

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని హైకోర్టు జస్టిస్ ఇవి వేణుగోపాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాజన్నను దర్శించుకునేందుకు విచ్చేసిన జస్టిస్ వేణుగోపాల్ కు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ రాహుల్ హెగ్డే, వేములవాడ సబ్ జడ్జి రవీందర్, స్థానిక మేజిస్ట్రేట్ ప్రతీక్ సిహాగ్ పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం జస్టిస్ వేణుగోపాల్‌కు స్వస్తి ఆహ్వానంతో ఆలయ ప్రదక్షిణ అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణ మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.



## దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో గత నెల 14వ తేదీన తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటనలో నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే నిందితుల వివరాలు మీడియా ఎదుట వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం బట్వాన్‌పల్లికి చెందిన తాళ్లపల్లి ధనలక్ష్మి, భర్త ప్రసాద్‌లు భార్య భర్తలు ఇద్దరూ కలిసి గత నెల 14వ తేదీన ఉప్పుగడ్డలోని ఏనుగుల మనోహర్ రెడ్డి ఇంటికి తాళం పగులగొట్టి ఇంట్లోని 31.8 తులాల బంగారం, 32.5 తులాల వెండి ఆభరణాలతో పాటు 11,500 నగదు దొంగలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా, ఇతర నమ్మదగిన సమాచారంతో బట్వాన్‌పల్లిలో భార్యాభర్తలు ఇద్దరిని పట్టుకున్నట్లు తెలిపారు. వీరిరువురు గత సంవత్సరం మే 4న రుద్రవరం గ్రామంలో రాత్రి సమయంలో దొంగతనానికి పాల్పడి ఆభరణాలు మరియు నగదును ఎత్తుకెళ్లారు. అందులో నుండి అందాద 6 తులాల బంగారం, ఆభరణాలను వీరివద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో విజయవాడ, మంచిర్యాల ప్రాంతాల్లో చాలా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు.

# వకీలుపల్లి మైన్‌ను సందర్శించిన ఏరియా జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి మైన్‌ను ఏరియా జిఎం ఎ.మనోహర్ శనివారం సందర్శించారు. గనిలో చేపడుతున్న ఉత్పత్తికి సంబంధించిన పని స్థలాలను సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించారు. స్టీల్ కార్డు, బెల్ట్ డిఛార్జ్ నిర్మాణం, కోల్ డిచార్జ్ బంకర్‌ను సంబంధిత అధికారులతో తనిఖీ చేశారు. వాటికి సంబంధించిన మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కంటిన్యూస్ మైనర్ డిప్లరింగ్‌కు సంబంధించిన అనుమతనులను త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే గత నెల వకీలుపల్లి గని 102శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ఏరియా రక్షణాధికారి జివిఎల్.ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న,



కాలరీ మెనేజర్ రవి కిరణ్, డివైఎస్ఎస్ఓ అఫ్సర్ పాషా, గ్రూప్ ఇంజనీర్ రామక్రిష్ణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ జలపతి తదితరులున్నారు.

# మతం పిచ్చిపై దృష్టి కాదు.. అభివృద్ధిపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

### - కొత్తగా మంజూరైన పెన్షన్‌ల అందజేత

**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరీ చేసిన పెన్షన్‌లతో పండుగ వాతావరణం నెలకొందని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో 1, 2, 9, 10వ వారులకు చెందిన లబ్దిదారులకు కొత్తగా మంజూరైన పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్, సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయం ఇంకా సంవత్సరంకు పైగా కాలం ఉందని, బీజేపీ నాయకులు రాష్ట్రంలో గంధరగోళమైన పరిస్థితిని సృష్టిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ నాయకుల మాటల నమ్మవద్దని తెలంగాణ అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ వైపే ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయాలతో ముందుకు సాగుతూ పలు రాష్ట్రాల్లోని నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రభుత్వాలను పడగొడుతున్నారన్నారు. బీజేపీ పార్టీ నాయకులు ప్రజల్లో మత పిచ్చిని నింపకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. గత కొంత కాలంగా ఢిల్లీ నుండి బీజేపీ నాయకులు రాష్ట్రానికి వచ్చి తాము అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏం చేస్తారో చెప్పడం లేకుండా కేసీఆర్ కుటుంబాన్ని, ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారన్నారు. వారికి అధికారమే కావాలే తప్పా ప్రజల గోసలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ, దేశంలో బీజేపీ వస్తే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ బంద్ చేస్తారని, ఏ పథకం కావాలన్నా ఢిల్లీ లీడర్ల వద్ద గులాంగిరి చేయాలని విమర్శించారు. కుల, మతాలకతీతంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మనం మన రాష్ట్రంలో మన తెలంగాణ ప్రభుత్వాన్నే స్వాగతించుకోవాలన్నారు. కేంద్రంలో






అధికారంలో ఉన్న బీజేపీ కేవలం అదానీ, అంబానీ వంటి వారికే కొమ్ము కాస్తు, ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ రంగాలుగా మార్చి ఉపాధి కోల్పోయే విధంగా ముందుకు సాగుతుందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి పెన్షన్‌లు దరఖాస్తులు చేసుకున్నా ఎన్నికలు, కరోనా వ్యాధి కారణంగా కొంత ఆలస్యమైందని, నేడు తెలంగాణ రాష్ట్రంలో 10లక్షల పెన్షన్‌ను ప్రభుత్వం మంజూరీ చేసిందన్నారు. గతంలో 35లక్షలు పెన్షన్‌లుండగా, అందులో మరో 10లక్షలు కొత్తగా చేరాయని, ఇంకా సుమారు 5లక్షల పెన్షన్‌లు రావాల్సి ఉందని, ఆ పెన్షన్‌లు సైతం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా ఎదిగేందుకు కేసీఆర్ అన్ని రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులను కలుస్తు వారిని జతకలుపుతున్నారన్నారు. కేసీఆర్ విధానాలు చూసి ప్రధాని మోదీకి భయం పట్టుకుందని, అందుకే రాష్ట్రంలో ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. కోరుట్ల పట్టణంలో మొత్తం కొత్తగా 1515పెన్షన్‌లు మంజూరీ కాగా అందులో 4వార్డులకు సంబంధించి 184పెన్షన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల కమీషనర్ ఎండి.ఆయాజ్, వార్డు కౌన్సిలర్లు సంగ మాలతిలింగం, రేష్మపర్జీన్‌రఫీక్, పోగుల ఉమారాణిలక్ష్మీరాజం, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్, టీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్న ం అనీల్, దారిశెట్టి రాజేష్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, యువజన నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో అమలు కాని ఉపాధ్యాయుల బయోమెట్రిక్ నమోదు

### - మంథని మండలంలో ప్రభుత్వ ఆదేశాల భేఖాతర్

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయుల బయోమెట్రిక్ నమోదు ప్రక్రియ మంథని మండలంలో నామమాత్రంగానే ఉండటంతో ఇక్కడ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విద్యాశాఖ చేరుకోలేకపోవటంతో ఈ విషయంలో ప్రభుత్వ ఆదేశాలను అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. సెప్టెంబర్ 1 నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బయోమెట్రిక్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలి ్స ఉండగా మండలంలోని చాలా పాఠశాలలకు ఇంకా బయోమెట్రిక్ యంత్రాలు చేరుకోలేదు. బయోమెట్రిక్ సిస్టం అమర్చిన పాఠశాలల్లో సాంకేతిక సమస్యలు వైపై రాక పోవటంతో డివైస్‌కు కనెక్టుకాక నమోదుకాని బయోమెట్రిక్ ఇక్కడ నామమా త్రంగానే బయోమెట్రిక్ విధానం అమలు జరుగుతుంది. మంథని మండలంలో ప్రభుత్వ పాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు అన్ని కలిపి 58 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వీటిలో దాదాపు 200మందికి పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. గత కరోనా సీజన్‌నుండి గతరెండున్నర సంవత్సరాలుగా బయోమెట్రిక్ యంత్రాలు మూలన పడేసి హాజరు



నమోదు ప్రక్రియ పెండింగ్‌లో ఉండగా తాజాగా ప్రభుత్వ ఆదేశాలతో సెప్టెంబర్ 1నుండి బమోమెట్రిక్ హాజరు ప్రభుత్వం తప్పని సరి చేసింది. ఇటీవల కాలంలో మంథని మండలంలో వరదలు రావటంతో కొని ్న ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలు తడిసిపోవటంతో కొన్ని పాఠశాలలకు ఇంతవరకు బయోమెట్రిక్ యంత్రాలు రాకపోవటంతో అదేవిధంగా గత సంవత్సరం మూసేసిన పాఠశాలలు ఈ విద్యాసంవత్సరం తెరువటంతో కొన్ని పాఠశాలలకు యంత్రాలు పంపిణీ చేయలేదు. మరికొన్ని చోట్టలో సాంకేతిక సమస్యతో మండలంలో పూర్తి స్థాయిలో బయోమెట్రిక్ హాజరు విధానం కొనసాగటం లేదు. మంథని మండలంతో పాటు మరో మూడు మండలాలకు ఇంఛార్జీ ఎంఇవోగా ఉన్న మంథని ఎంఇవో మండలంలోని ఉపాధ్యాయుల హాజరు విధానంపైన ప్రత్యేక శ్రద్ధ చూపటంతో పాటు పాఠశాలలను తనిఖీలు చేయటంతో ఉపాధ్యాయులు సమయానుకూలంగానే పాఠశాలలకు వస్తున ్నను మండలంలో బయోమెట్రిక్ హాజరు ప్రక్రియ సజావుగా సాగేవిధంగా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది. ఈ బయోమెట్రిక్ విధానాన్ని మండలంలో ఖచ్చితంగా అన్ని పాఠశాలల్లో అమలు చేస్తే విద్యార్థులకు న్యాయం జరుగటంతో పాటు విద్యాభివృద్ధికి ప్రభుత్వ లక్షా ్యలను నెరవేరి ్చనట్లవుతుందని విదా ్యభిమానులు కోరుతున్నారు.

# మహాదేవుని నామస్మరణతో మారుమోగిన ఆల్ఫోర్స్



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** మహాదేవుని నామస్మరణ చాలా మహిమాన్వితమైనదని, సకల బాధలకు నివారిణి అని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ – టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన మట్టిగణపతి మండపంలో వేములవాడ రుత్వికులచే అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా వేద మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మహాలింగార్చన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజల్వన చేసి కలశ స్థాపనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహాగణపతి పూజ చేయడం వలన సకల బాధల నుండి విముక్తిని పొందడమే కాకుండా సుఖవంతమైన జీవితాన్ని అనుభవించవచ్చని అన్నారు. శివునికి అత్యంత ప్రీతికరమైన పూజ లింగార్చన అని, లింగార్చన చేయడం ద్వారా సకల పాపాలను హరించవచ్చని, వాటి నుండి విముక్తి పొందవచ్చని తెలుపుతూ లింగార్చన పూజకు వేదాల్లో, పురాణాల్లో చాలా విశిష్టంగా తెలుపబడినదని అన్నారు. గణేష్ నవరాత్రిత్స వాలలో భాగంగా వేములవాడ వేద బ్రహ్మణులచే ఘనంగా లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుపుతూ మట్టితో చేసిన లింగాలకు ఫలపంచామృతాలు, వివిధ రకాల పండ్లు, పూలతో స్వామి వారికి అభిషేకాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. మోదకాలు, ఉండ్రాల్లు, దద్ధోజనం, పాయసం వంటి ప్రసాదాలను స్వామివారికి ఘనంగా సమర్పించడానికై వాటితో పాటు ఇతర ఫలహారాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి లింగం రూపంలో ఏర్పాటు చేసిన దీపాల జ్యోతి కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు చేసిన భజనలు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్చక బృందం, వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచటంతో పర్యావరణ పరిరక్షణ

### - సీనియర్ సివిల్‌జడ్జి భారతి



**మంథని - ప్రభాతవార్త:** మొక్కలు పెంచటంతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని వర్షాలు సకాలంలో కురిసి పంటు పండుతాయని మంథని సీనియన్ సివిల్ జడ్జి భారతి అన్నారు. శనివారం మంథని కోర్టు ఆవరణలో ఆమె మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెంచటంతో పర్యావర్ణం పెరుగుందన్నారు. అదేవిధంగా చెట్లను నరకటం ద్వార పర్యావర్ణం పూర్తిగా నాశనం అవుతుందన్నారు. మొక్కలను ప్రతి ఒక్కరు నాటి వాటిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పల్ జూనియర్ జడ్జి శ్రీదర్, అడిషనల్ జడ్జి స్వాతి, బార్‌అసోషియేషన్ కార్యదర్శి విజయ్, క్రీడా కార్యదర్శి కటకం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఆర్ల నాగరాజుతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### వార్త కథనంకు స్పందన

# తెరుచుకున్న గ్రంథాలయ తలుపులు

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ రాణిరుద్రమ దేవిక్రీడా ప్రాగణంలో గల గ్రంథాలయం తలుపులు తెరుచుకోవడం లేదు. దీంతో గత శుక్రవారం "తెరుచుకొని గ్రంథాలయ తలుపులు" అనే శీర్షికను "వార్త దిన పత్రిక"లో ప్రచురించిన కథనంకు స్పందించిన సంబంధిత అధికారులు స్పందించి సెంటీనరీకాలనీ రాణిరుద్రమ దేవిక్రీడా ప్రాగణంలో గల గ్రంథాలయం తలుపులను సమయం ప్రకారం తెరుచుకునేలా శుక్రవారం చర్యలు తీసుకున్నారు. దీంతో గ్రంథాలయంలో గ్రంథాలయం తలుపులు తెరుచుకున్నాయి. దీంతో కాలనీలోని, ఆ ప్రాంతంలోని కార్మికుల కుటుంబాల సభ్యులు, కార్మికులు,పాఠకులు సంతోషం వ్యక్తం చేశారు.



# ఇందిరమ్మ కాలనీలో నకిలీ పట్టాలు తయారు చేసి ప్లాట్లు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - సిపిఎం మండల కార్యదర్శి కోడం రమణ

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామంలో ప్లాట్ల క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఇందిరమ్మ కాలనీ అడ్డాగా మారిందని సిపిఎం మండల కార్యదర్శి కోడం రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్కరి చేతుల్లోనే పదుల సంఖ్యలో ప్లాట్లు ఉన్నాయని, నకిలీ పట్టాలు తయారు చేసి ప్లాట్లను కొంతమంది అక్రమార్కులు విక్రయిస్తున్నారని అన్నారు. నకిలీ పట్టాలు అని తెలువక ప్రజలు మోసపోతున్నారన్నారు. గతంలో ఇక్కడ సర్వే చేసిన సందర్భంగా ఒక్కో ప్లాట్‌ను నలుగురు, ఐదుగురికి కూడా అమ్మినట్లు సర్వేలో వెల్లడైన వైనం కనిపించిందన్నారు. ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న అక్రమాలపై సమగ్రమైన విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని గత 6 నెలల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు, కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చినా కూడా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వాపోయారు. ఇందిరమ్మ కాలనీలోని ప్లాట్లకు సంబంధించిన పూర్తి వివరాలు కూడా గ్రామపంచాయతీలో గాని ఉన్నతాధికారుల వద్ద కానీ లేని పరిస్థితి ఉందని వెల్లడించారు. ప్రస్తుతం ఇందిరమ్మ కాలనీలో ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న వారందరి పట్టాలు క్రమబద్ధీకరించి కొత్త పట్టాలు మంజూరు చేసి ఆన్‌లైన్ రెగ్యులరైజేషన్ చేయాలని తెలిపారు. అంతవరకు ఇందిరమ్మ కాలనీలో ప్లాట్ల క్రయ విక్రయాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆన్‌లైన్ చేసిన తర్వాత ఇల్లు నిర్మించుకొనే స్థోమత లేని అర్హులైన వారందరికీ ప్రభుత్వపరంగానే ఇల్లు నిర్మించి ఇవ్వాలి లేదా 3 లక్షల రూపాయలు వారికి అందజేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



# సామూహిక నిరాహార దీక్షను విజయవంతం చేయండి

### - టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి మాట్లాడుతూ సెప్టెంబర్ 4వ తేదీన తలపెట్టిన సామూహిక నిరాహార దీక్షను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా ఉన్న ఉపాధ్యాయులపై పనిభారం మోపడంతో విద్యారంగంలో సరైన ఫలితాలు రావట్లేదన్నారు. ఏడేళ్లుగా పదోన్నతులు లేకపోవడంతో బోధనలో నాణ్యత కొరవడి, విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయని రెండేళ్ల క్రితం వరకు విధులు నిర్వర్తించిన 16,500 మంది విద్యావాలంటీర్లను తొలగించారని వారి స్థానంలో భర్తీ చేయడానికి నోటిఫికేషన్ వేయలేదని, కనీసం వారినైనా తిరిగి నియమించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 7,136 స్కూల్ అసిస్టెంట్, 2,043 ప్రైమరీ హెచ్ఎం పోస్టులను భర్తీ చేయాలని, అలాగే పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 8185 ఎస్జీటీ తత్సమాన పోస్టుల ఖాళీలను, పదోన్నతుల ద్వారా ఏర్పడిన అన్ని ఖాళీలను టీఆర్టీ ద్వారా భర్తీ చేయాలన్నారు. దసరా సెలవులలో ప్రభుత్వ, మున్సిపల్, పరిషత్, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలు ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి.హన్మంతరెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒల్లాద్రి యెల్లారెడ్డి, దామెరశెట్టి మధుసూదన్, అక్కాల రమేష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్దపీట

### - సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి

*ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్దపీట వేస్తుందని సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నలుగురు రైతులకు గాను 13 లక్షల 50 వేల రూపాయల దీర్ఘకాలిక రుణాలను శనివారం అందజేశారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన దుగ్గు అంజయ్యకు 2 లక్షల 50 వేలు, ఎల్లారెడ్డిపేటకు చెందిన అంగూరి ఎల్లయ్యకు 2 లక్షల 50 వేలు, శివరాత్రి దేవరాజుకు 2 లక్షల 50 వేలు, రాగట్లపల్లెకు చెందిన మందాటి రాములుకు 6 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడం కొరకు దీర్ఘకాలిక రుణాలు పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సహకార సంఘం అభివృద్ధికి కృషిచేస్తున్న నాఫ్స్ క్యాబ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు సంఘం చైర్మన్, పాలకవర్గం సభ్యులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. రైతులు ఆర్థిక స్వాలంబన చెందాలంటే వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రుణాలు డెయిరీ, గొర్రెలు, పట్టు పురుగులు, కోళ్ళ పెంపకం, బోరు మోటార్ పైప్‌లైన్, ట్రాక్టర్, హార్వేస్టర్‌లకు సహకార సంఘాలు ఇచ్చే దీర్ఘకాలిక రుణాలు వాడుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు నేవూరి వెంకట నర్సింహారెడ్డి, కస్తూరి రామచంద్రారెడ్డి, ల్యాగల సతీష్, దొమ్మాటి నర్సయ్య, గోగూరి ప్రభాకర్‌రెడ్డి, గంధ్ర ప్రభాకర్‌రావు, కనకట్ల సుధాకర్, సంఘం ఇంచార్జి సీఈవో నాగవేణి బాబు, సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# రెడ్డి సంఘం తరపున నరేష్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

### - రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఏసిరెడ్డి రాంరెడ్డి

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన అబ్బాడి నరేష్‌రెడ్డి గత ఐదు రోజుల క్రితం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా ఆయన కుటుంబాన్ని మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు ఏసిరెడ్డి రాంరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధైర్యపడకండి, మండల రెడ్డి సంఘం తరపున మీ కుటుంబానికి అండగా ఉంటాం అని వారికి సూచించారు. నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ మాట్ల మధు, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, ఏరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవిరెడ్డి బాపురెడ్డి, పన్యాల శ్రీనివాస్ రెడ్డి, నర్ర బాల్‌రెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి, ఇట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అబ్బాడి అనిల్ ఒడ్డి, నర్ర నరేందర్‌రెడ్డి, అసంపల్లి కిషన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# నిరుపేద కుటుంబానికి డిఎక్స్ యూత్ బియ్యం, ఆర్థికసాయం అందజేత

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని పద్మనగర్‌లో



శుక్రవారం రోజున మృతిచెందిన కామిని మారుతి కుటుంబానికి డిఎక్స్ యూత్ సభ్యులు 50 కేజీల బియ్యం, 7100 రూపాయల నగదు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి సాయం అందించిన డిఎక్స్ యూత్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎక్స్ యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### - ఎస్పీ రాహుల్ హెగ్డే

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని తాడూర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రత్యేక పూజలు చేసి



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా తాము మొదలుపెట్టిన పనులు పూర్తయ్యేట్లు చూడాలని మహాగణపతిని మనస్పూర్తిగా కోరుకుంటూ ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు కుమారస్వామి, యాదగిరి, సిఐ ఉపేందర్, లింగమూర్తి, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నేతలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

గణేష్ నవరాత్రుల్లో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలో డిఎక్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వచ్చిన అతిథులను డిఎక్స్ యూత్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల సత్యనారాయణగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, మాజీ ఎంపీటీసీ మచ్చ తనూజ శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి చుక్క శేఖర్, నాయకులు బండి పర్శరాం, డిఎక్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో లేకున్నా సంక్షేమ పథకాలు అమలు

**-- చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్**

మల్యాల, (ప్రభాత వార్త):

టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో లేకున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, అందులో భాగంగా ఆడ బిడ్డలకు పెళ్ళిళ్ళకు కష్టాలు పడకుండా కళ్యాణలక్ష్మి పథకాన్ని సిఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ అన్నారు. శనివారం ఆయన మల్యాల మండల కేంద్రంలో రైతు వేదికలో 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అంతేకాకుండా వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు వైద్య సహాయం నిమిత్తం సిఎం సహాయనిధి చెక్కులను కూడా అందజేశారు. గతంలో కానీ దేశంలో కానీ ఎక్కడ లేని విధంగా ఆడ బిడ్డల పెళ్ళిళ్ళకు కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక లక్ష 116 సహాయం అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆపదలో ఉన్న వారికి పార్టీలకు అతీతంగా వైద్య చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నామన్నారు. సమైక్య పాలనలో లేనివిధంగా, దేశంలోనే ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అభివృద్ధిలో దూసుకెళ్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ ఒక్కటేనని ఎమ్మెల్యే రవి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పిటిసి రామ మోహన్ రావు, సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, తహశీల్దార్ సుజాతతో పాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మల్యాల సబ్ డివిజన్ విద్యుత్ ఏడిగా జవహార్ లాల్ నాయక్

మల్యాల, (ప్రభాత వార్త):

జగిత్యాల జిల్లాలో విద్యుత్ శాఖలో జరిగిన బదిలీలలో భాగంగా మల్యాలలోని విద్యుత్ సబ్ డివిజన్ ఏడిగా జవహార్ లాల్ నాయక్ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన ఏడి అనిల్ కుమార్ జగిత్యాల ఎస్‌పిఎంటిఆర్‌లో ఏడిగా బదిలీ అయ్యారు. కాగా జగిత్యాల పట్టణ విద్యుత్ ఏడిగా ఉన్న జవహార్ లాల్ నాయక్‌ను మల్యాలకు బదిలీ చేయగా ఈ మేరకు ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సబ్ డివిజన్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల మండలాలలో నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు ప్రజలకు అందుబాటులో సేవలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. విద్యుత్ సమ స్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు విద్యుత్ సిబ్బందితో పాటు ప్రజా ప్రతినిధులు, స్థానికులు సహకరించాలని వినియోగదారులు బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని ఈ సందర్భంగా ఏడి జవహర్‌లాల్ నాయక్ కోరారు.



## దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకే దళిత బంధు పథకం

**-- సర్పంచ్ మూగల పరశురాములు**

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):

దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు దళిత బంధు పథకాన్ని సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు రమాదేవి రాజేందర్‌లు దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేసుకున్న చిన్ని లేజర్ స్టోన్ ఫోటో కటింగ్, ఎల్ఈడీ బోర్డ్స్ తయారు చేసే మిషన్‌ను దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్(ప్రభు)తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మూగల పరశురాములు, అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఎంపిక చేయడం అభినందనీయమని దళిత బంధు ద్వారా ఎంపిక చేసుకున్న యూనిట్లను లబ్ధిదారులు సమర్థవంతంగా నడుపుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబాల రాజు, చిన్నాల శ్రీకాంత్, గంగారపు ప్రదీప్, కారోబార్ ముత్యాల పరశురాములు, జమ్మికుంట మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బలబత్తుల వీరస్వామి, సభ్యులు కందుకూరి వీరబ్రహ్మం, పోరండ్ల శ్రీనివాస్, శనిగరపు రాజేందర్, బండారి రఘు, గంగారపు వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.



## సంచార జాతులు, కులవృత్తుల కుటుంబాలను ఆదుకోవడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం

శంకరపట్నం, (ప్రభాత వార్త):

తెలంగాణ రాష్ట్ర సిఎం కేంద్రం నుండి సంచార జాతులకు, కులవృత్తుల కుటుంబాలకు రావాల్సిన నిధుల కోసం వెళ్ళి అడగకుండా నియంతగా వ్యవహరిస్తున్నాడని, జాతీయ సంచార జాతుల అభివృద్ధి కమిటి, కేంద్ర మంత్రి హోదా కలిగిన జాతీయ సభ్యుడు తుర్క నరసింహ ఆరోపించారు. శనివారం శంకరపట్నం తహశీల్దార్ కార్యాలయాన్ని నరసింహ సందర్శించారు. జాతీయ కమిటి సభ్యునికి తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం కేసీఆర్ కుల వృత్తుల అభివృద్ధి కోసం కేంద్రం నుండి రావాల్సిన నిధులను సిఎంగా అడగకపోవడమే కాకుండా, రాష్ట్ర ముఖ్య అధికారులను నిధుల కోసం పంపకుండా నియంతగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్రంలోని ఓబిసి కార్పొరేషన్‌లో నిధులు లేకుండా చేశారని దీంతో సంచార జాతులకు కుల వృత్తుల పైన జీవనోపాధి పొందుతున్న కుమ్మరి, కమ్మరి, చాకలి, మంగలి, వడ్డెర, ఎస్‌సి, ఎస్‌టి ఇతర కులాలకు ఆర్థిక అభివృద్ధి లేకుండా కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓబిసి కులాలకు చెందిన యువతకు విద్యలో కూడా తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైన తెలంగాణ సిఎం కేసీఆర్ రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు తీరు మార్చుకుని నిధుల కోసం రాష్ట్రం నుండి కేంద్రానికి చెల్లించాల్సిన 20 శాతం చెల్లించి కేంద్రం నుండి నిధులు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని పి -తవ్వ పలికారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేద కుటుంబాల యువకులకు విద్యార్థులు ఉన్నత చదువుతో పాటు పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్రం నుండి వేల కోట్లరూపాయలకు తీసుకువచ్చి పేదలకు ఉన్నత చదువుతో పాటు పేద కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, తహశీల్దార్ గూడూరు శ్రీనివాస్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నతానియల్ తదితరులు పాల్గొన్నారు.



## గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ దంపతులు

జమ్మికుంట, (ప్రభాత వార్త):

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మేదరివాడలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు కుటుంబ సమేతంగా గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. గణనాధుని పూజలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతులతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మల్యాల, (ప్రభాత వార్త):

పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో



లబ్ధిదారులకు లోప పోషణ నివారణకు చేపట్టిన ప్రత్యేక పెరుగుదల పర్యవేక్షణ కార్యక్రమం సందర్భంగా మల్యాల మండలం ముత్యంపేటలో ఎస్‌సి కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ప్రత్యేక పెరుగుదల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం పరిధిలోని చిన్నారులకు, కిశోర బాలికలకు ఎత్తు, బరువు కొలతలను వివరాలను నమోదు చేశారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని, లోప పోషణ నివారణకు తగిన అవగాహన సలహాలను అందించే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అంగన్‌వాడీ టీచర్ తాళ్ళ శోభరాణి తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఏడిఈ శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

జమ్మికుంట, (ప్రభాత వార్త):

ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో ఏడిఈ శ్రీనివాస్ రెడ్డి గత నెల 30న



రిలీవ్ అయిన సందర్భంగా జమ్మికుంట సబ్ డివిజన్ ఉద్యోగులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఈ హుజురాబాద్ డివిజన్ నాయకులు మాట్లాడుతూ.... ఆయన యొక్క సేవలు మరువలేనివని ఆయన లేని లోటును ఎవరూ పూడ్చలేరని మన సబ్ డివిజన్ సమస్యల సాధనకు తన వంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. ఏడిఈ హెచ్‌టి మీటర్స్‌గా బాధ్యతలు తీసుకోబోతున్న శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు పుల్లూరి సంపత్ కుమార్, రౌతు వేణుగోపాల్, టి. రాములు, రవి, కనకయ్య, ఐలేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో అనారోగ్య కారణంగా ఒకరి ఆత్మహత్య

మల్యాల, (ప్రభాత వార్త):

మల్యాల మండలం గ్రామానికి చెందిన పెరుమాండ్ల అంజయ్య(59) అనే వ్యక్తి శనివారం గ్రామ శివారులోని మామిడి తోటలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపారు. గత కొంతకాలంగా అంజయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు, కొంతకాలంగా అంజయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు అతని కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జ్ఞానదీప్ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ హైస్కూల్‌లో గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఏలూరి మహేశ్వరికి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

ఆదిలాబాద్ వార్త





## గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన ఆదిలాబాద్ పట్టణంలో అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందకు కలసికట్టుగా పట్టణ ప్రజలు కొనసాగిస్తున్న తీరు, ఘనత అద్భుతమని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. శనివారం స్థానిక హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు హిందూ మత పెద్దలు, ముస్లిం మత పెద్ద సమక్షంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు హిందూ ఉత్సవ సమితి సభ్యులు తమ సమస్యలను తెలియజేశారు. రోడ్ల మరమ్మతులు, విద్యుత్ శోభాయాత్ర సమయంలో ఉండే సమస్యలపై చర్చించారు. అలాగే ముస్లిం మత పెద్దలు పండుగలను సామర్యంగా నిర్వహించుకుందామని తెలిపారు. పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క గణేష్ మండలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా రాత్రిపూట కచ్చితంగా గణేష్ మండపం వద్ద ఇద్దరు కమిటీ సభ్యులు కానీ వాలంటీర్లు గానీ ఉండే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఉమేందర్, పట్టణ సీఐలు సురేందర్, కె. శ్రీధర్, ఆర్ఐలు డి. వెంకటి, ఎం శ్రీపాల్, మున్సిపాలిటీ ఈఈ తిరుపతి, టీపీఓ అరుణ్, హిందూ , ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారి

## సోయాబీన్‌లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జైనథ్, ప్రభాతవార్త

మండలంలోని సోయాబీన్‌లో కొన్ని రకాలలోని కాండము ఎండ తెగులు గమనించడం జరిగిందని, సోయాబీన్‌లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఈఓ రక్షిత్ తెలిపారు. శనివారం జైనథ్ గ్రామంలోని రాజన్న చేను ఏఈఓ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదోమ ఉధృతి కనిపించట్లయితే వేపనూ 10000 పిపిఎం ఎకరానికి 250 ఎంఎల్‌ల చొప్పున 200 లీ. నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. పత్తి పంటలో గులాబీ రంగు నివారణకు సైతం వేపనూనెను పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీపీ పెందూర్ అమృత్ రావ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ముందుగా ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రారంభించినప్పటికీ తర్వాత సాదాసీదాగా జరిగింది. మండల వ్యవసాయాధికారి కైలాస్ మొదటగా తన నివేదికను సమర్పించారు. గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎందుకు రాలేదని కొందరూ సర్పంచులు ప్రశ్నించారు. నష్టపోయిన పంట వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందజేశామని ఆయన తెలిపారు. ఇంకా ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను వినిపించారు. కొన్ని శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్రకళ, ఎంపీడీఓ సురేస్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి పున్నగూడ పాఠశాల విద్యార్థులకు, చుట్టు పక్కల గ్రామాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఏఎస్ఐ సురేందర్‌లు విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలు అందజేశారు. మండలంలోని అనేక గ్రామాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తూ ఆయన వంతుగా ప్రతి గ్రామాలలో కూడా ఏదో ఒక సాయం చేస్తూ తలమడుగు మండల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా సాగుతున్న కాడే స్వామినీ అభినందించారు. అనంతరం గ్రామస్తులు ముఖ్య అతిథులుగా ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడ స్వామి, జడ్పీటీసీ గణేష్‌రెడ్డి, ఏఎస్సై సురేందర్, సామాజిక కార్యకర్త నేతుల గంగన్న మాజీ ఎంపీపీ రాములు, నాయకులు వెంకన్న యాదవ్, రఫీక్ స్థానికులు, మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే కృషితోనే నిధులు విడుదల

ఆదిలాబాద్, ప్రభాతవార్త

వైద్యారోగ్య శాఖ నుంచి మంత్రి హరీశ్‌రావు లేఖ ద్వారా శుక్రవారం తలమడుగు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 1కోటి50 లక్షలు విడుదల చేయడంపై బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కృషి వల్లే సాధ్యమైందని టీఆర్ఎస్ మండల శాఖ నాయకులు అన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టేకిరణ్ కుమార్, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సునీతారెడ్డి, ఉప సర్పంచ్ సత్యపాల్, కజ్జర్ల ఉప సర్పంచ్ కాకర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

## ఆడిపెల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

చింతలమానేపల్లి,ప్రభాతవార్త

చింతలమానేపల్లి మండలంలోని ఆడిపెల్లి గ్రామంలో శనివారం జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పీ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటిని క్షుణంగా తనిఖీ చేసి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారికి సహకరించవద్దని సూచించారు. అనంతరం డీఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అనుమానితులు తిరిగినా, కన్పించినా తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌటాల సీఐ బుద్దె స్వామి, చింతలమానేపల్లి ఎస్ఐ గుంపుల విజయ్, బెజ్జూర్ ఎస్ఐ వెంకటేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఆదివారం ఆధ్యాత్మిక ప్రవచనం

ఆదిలాబాద్, ప్రభాతవార్త



జీవితంలో దు:ఖాన్ని దూరం చేసి ఆవేదనను రూపుమాఫీ అశాంతిని పారద్రోది.. పూర్ణానందాని అందించేది కేవలం వేదాంత జ్ఞానమే అని, అందుకే వేద, ఉపనిషద్ శాస్త్రాలను బోధించేందుకు శ్రీకృష్ణానంద ప్రతి ఆదివారం ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందని, తద్వనం కార్యదర్శి సామన్‌పెల్లి గోవర్ధన్ తెలిపారు దీనికోసం తధ్వనం నిత్య అధ్యయన మందిరాన్ని కాటన్ మార్కెట్ పక్కన గల కరంజి శ్రీనివాస్‌రెడ్డి, గోడౌన్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభ సభ ప్రవచనం ఈ రోజు రాత్రి 7గంటల నుంచి 8.30గంటల వరకు ఉంటుందని, ఆసక్తి ఉన్న భక్తులు వనిఇయోగించుకోవాలని కోరారు.

## సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపీపీ

ఉట్నూర్, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న సమస్యలను ఎంపీపీ జైవంత్‌రావు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఆస్పత్రిని పర్యవేక్షిస్తూ రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. వారి వెంట డాక్టర్ మహేందర్ ఉన్నారు.



# శోభాయాత్రలో డీజేలు పెడితే కఠిన చర్యలు

**- ఎస్పీ ప్రవీణ్ కుమార్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

గణేష్ మండపాలతో పాటు శోభయాత్రలో డీజేలు పెడితే సభ్యులతో పాటు డీజే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం భైంసాలోని గణేష్ మండపాలను ఎస్పీ పరిశీలించారు. డీజేలు పెట్టవద్దని సూచించారు. నవరాత్రుల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉత్సవ కమిటి సభ్యులు దృష్టి పెట్టాలన్నారు. వినాయకుడి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. వృద్దులు, చదువుకునే విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల దాకే స్పీకర్లు వినియోగించాలన్నారు. ప్రతీ మండపాలను ఎప్పటికప్పుడు సందర్శించాలని సిబ్బందికి ఆదేశించారు. కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. చట్టకార్యకలాపాలకు పాల్పడకూడదని, భక్తి శ్రద్దలతో ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆయనవెంట ఏఎస్పీ కిరణ్ ఖారే, ఎస్బీ ఇన్స్పెక్టర్ రమేష్, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.



# విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని సిర్పూర్(టి), కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, రెబ్బెనలో గల సాంఘీక సంక్షేమ గురుకులాలు, కెరమెరిలోని గిరిజన సంక్షేమ గురుకులంలో విద్యార్థులు తప్పనిసరిగా పరిశుభ్రత పాటించేలా సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకొని వారికి పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో వంటశాల, భోజన శాల. పాఠశాల ఆవరణ, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఓ బాలరాజు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంగీత, జ్యోతి, సంధ్యారాణి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్



# పింఛన్‌ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది

**- జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి**

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

పింఛన్‌ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొసాగుతుందని జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అప్పెపల్లి గ్రామంలో ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన పింఛన్ గుర్తింపు కార్డుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధులు, దివ్యాంగులు,వితంతువు,ఒంటరి మహిళలకు కొత్త పింఛన్‌ల గుర్తింపు కార్డులు మంజూరు చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్, అప్పెపెల్లి గ్రామ సర్పంచ్ బాబురావు, టీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ బిల్లింగ్‌ను ప్రారంభించిన డీఈ వాసుదేవ్

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని నూతనంగా విద్యుత్ బిల్లులను మొబైల్ ద్వారా మొబైల్ బిల్లింగ్‌ను డివిజనల్ ఇంజనీర్ వాసుదేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ బిల్లింగ్ ద్వారా బిల్లు కొట్టిన వెంటనే అప్‌లోడ్ అవుతుందని వెంటనే ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా గాని లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవచ్చున్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను భారత్ స్మార్ట్ సర్వీస్ వారు రూపొందించారని దీన్ని ఈశ్వర్ అండ్ కంపెని వారు అందుబాటులోకి తీసుకువచ్చారన్నార. దీని ద్వారా బిల్లంగ్ ప్రక్రియ కూడా త్వరగా పూర్తి అవుతుందని , స్కానింగ్ ద్వారా బిల్లింగ్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ తుకారాం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ జగన్మోహన్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీరాములు, లైన్ ఇన్స్‌స్పెక్టర్ ఎమ్మాజి సతీష్, ఈశ్వర్ అండ్ కంపెని ప్రతినిధి వినయ్,సిబ్బంది పాల్గొన్నారు.



మొబైల్ బిల్లింగ్‌ను ప్రారంభిస్తున్న డీఈ వాసుదేవ్

## నిర్మల్ వార్త





పెన్షన్ పొందిన లబ్ధిదారులు పెన్షన్ కార్డులను చూపిస్తున్న దృశ్యం

# లబ్ధిదారులకు ఆసరా పింఛన్ల పంపిణీ

**- ఎంపిడివో దేవెంధర్‌రెడ్డి**

**లోకేశ్వరం,ప్రభాతవార్త**

సీఎం కేసీఆర్ ఆసరా పథకంతో వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వద్దులకు పెన్షన్లను అందించి వారిని అన్నివిధాలుగా ఆదుకుంటున్నామని ఎంపిడివో దేవెంధర్‌రెడ్డి అన్నారు. లోకేశ్వరం మండలంలోని కనకాపూర్, జోహర్‌పూర్, హద్గాం, సాద్గాం, గ్రామాలలో శనివారం రోజు లబ్ధిదారులకు నూతన పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 57 సంవత్సరాలు దాటిన వారందరికి కొత్త పెన్షన్‌లు ప్రభుత్వం మంజూరు చేసి, ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. రాష్ట్రంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపిపి లలిత భోజన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కరిపె శ్యాంసుందర్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- తహసిల్దార్ సరిత**

**లోకేశ్వరం,ప్రభాతవార్త**

అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తహసిల్దార్ సరిత అన్నారు. లోకేశ్వరం మండలంలోని నగర్ పాఠశాలతోపాటు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కేజీబీవీ పాఠశాలలో శనివారం రోజున స్థానిక తహసిల్దర్ సరిత ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు వండిన వంటకాలను అందించాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని విద్యార్థుల ఆరోగ్య భద్రతే తమకు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు డిప్యూటి తహసిల్దార్ అశోక్ కుమార్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి**

మంచిర్యాల, ప్రభాతవార్త



జిల్లాలో సాంఘీక సంక్షేమ విద్యా సంస్థలలో ఈ నెల 5 నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో స్వచ్ఛ గురుకుల్ గోడప్రతులను ఆవిష్కరించి కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల ఆవరణ, వంటశాల, భోజనశాల, తరగతి గదులు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన ఫర్నీచర్, ఎలక్ట్రానిక్ సామాగ్రి, కంప్యూటర్లు, సి.సి కెమెరాలకు మరమ్మత్తులు చేయించాలని, పాఠశాలల భవనాలు శుభ్రపర్లాని, ఆవ రణలోని పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి నాటిన మొక్కలు సంరక్షించాలని తెలిపారు. మూత్రశాలలు, నీటి ట్యాంకులు, డ్రైనేజీ వ్యవస్థ ఇతరత్రాలను శుభ్రంగా నిర్వహించాలని, ప్రహరీగోడలు, చెట్లు, వంటశాలలకు పేయింటింగ్ చేయించాలని, దోమలు కీటకాలు వృద్ధి చెందకుండా యాంటీ-లార్వా మందులు వినియోగించాలని తెలిపారు. స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా రోజు వారి కార్యక్రమాలు కేటాయించడం జరిగిందని, మొదటి రోజు చెత్త డిస్పోజల్ వ్యర్థాల తొలగింపు, రెండవ రోజు పాఠశాల భవనం, పరిసరాల శుభ్రత, మూడవ రోజు మూత్రశాలలు, నీటి ట్యాంకుల పారిశుద్ధ్యంతో పాటు పరిశుభ్రత ఆవశ్యకతపై పోటీసు నిర్వహించడం జరుగుతుందని, నాలుగవ రోజు వంటశాల, భోజనశాల పరిశుభ్రత, ఐదవ రోజు మొక్కలు నాటుట, ఆరవ రోజున పారిశుద్ధ్యంపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు కార్యక్రమం విజయవంతం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల వార్త






మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకుడు రవికుమార్

## వసతి గృహాలపై పర్యవేక్షణ చేపట్టాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

జిల్లాలోని గురుకుల వసతిగృహాలపై అధికారుల పర్యవేక్షణ చేపట్టాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఆశ్రమ, గురుకుల వసతిగృహాల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచినీళ్లు అందించాలనే లక్ష్యంతో మినరల్ వాటర్ ప్లాంట్‌లను మంజూరు చేసినా చాలా పాఠశాలల్లో ఆ యంత్రాలు చెడిపోయి మరమ్మతులకు గురయ్యారని పేర్కొన్నారు. ఈ వారంలోనే జిల్లా వ్యాప్తంగా నలుగురు విద్యార్థులు మృతిచెందారంటే అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కనీస మౌళిక వసతులు కల్పిస్తు సొంత భవనాలను నిర్మించాలని రోజు వారిగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రాజన్న, జిల్లా నాయకులు దినకర్, శ్రీనివాస్, లోకేష్,ముంజం శ్రీనివాస్,కార్తిక్, ఆనంద్, తదితరులు ఉన్నారు.

## షర్మిల పాదయాత్రలో పాల్గొన్న పెద్దపల్లి కిషన్‌రావు

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట నియోజకర్గంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల చేపట్టిన పాదయాత్రలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి కిషన్‌రావు శనివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ టిపి అధినేత్రి షర్మిల ఆదేశాల పిలుపు మేరకు సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన వైఎస్సార్ టిపి నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని షర్మిలతో కలిపి పాదయాత్రలో పాల్గొన్నట్లు తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో సైతం పాదయాత్ర నిర్వహించాలని షర్మిలను కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ఆమె సానుకూలంగా స్పందించి త్వరలోనే సిర్పూర్ నియోజకవర్గంలో సైతం పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.





## అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

నస్పూర్, ప్రభాతవార్త

మన ఊరు-మన బడి ప్రణాళికలో భాగంగా నస్పూర్ మున్సిపాలిటీ 19వ వార్డు తీగల్‌పహాడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణానికి శనివారం నాడు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామన్న, విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జియం

నస్పూర్, ప్రభాతవార్త



నేడు మంచిర్యాలలో జరగబోయే సింగరేణి జూనియర్ అసిస్టెంట్ ఎక్స్ టర్నల్ పరీక్ష కేంద్రాలను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) పి.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# సురేందర్‌రెడ్డి సేవలు మరువలేనివి

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికవర్గానికి తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అందించిన సేవలు మరువలేనివని సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు అన్నారు. గత నెల 31న పదవీ విరమణ పొందిన కేతిరెడ్డి సురేందర్ రెడ్డిని శనివారం శ్రీరాంపూర్ ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు మాట్లాడుతూ సురేందర్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదువులు చేపట్టాలని, కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా సివిల్ పిట్ కార్యదర్శి పెగ మల్లయ్య, సూపర్‌వైజర్ సందేశ్ జాదవ్, ఆపరేటర్లు కాంతాల జితేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, దొమ్మెటి స్వామి, కేశవ రెడ్డి, బుచ్చి రెడ్డి, ఫిట్టర్లు అనంత రెడ్డి, సాగర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

☆ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ☆ చింతగూడ,కోయవాగు గ్రామాల లబ్దిదారులకు నూతన ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ




ఆసరా పెన్షన్ కార్డులు అందజేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దపీత వేస్తున్నారని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు అంబేద్కర్ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆసరా పెన్షన్ కార్డులు పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కోయవాగు, చింతగూడ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 57 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఆసరా పింఛన్‌లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. అర్హులైన వారందరికి పింఛన్‌లు అందిస్తామని చెప్పిన మాటను సీఎం కేసిఆర్ నిలబెట్టుకున్నారని అన్నారు. చింతగూడ,కోయవాగు గ్రామాలకు చెందిన 227 మంది లబ్దిదారులకు మంజూరైన నూతన ఆసరా పెన్షన్ కార్డులను పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. నూతన పెన్షన్ మంజూరైన వారందరికి వచ్చేనెల నుండి పెన్షన్ వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు. అర్హులైన ఉండి పెన్షన్ మంజూరు కాని వారందరికి మంజూరయ్యేలా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఎంపీపీ చీపురుశెట్టి శంకర్, ఎంపీడీఓ శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌ఖాన్, కోయవాగు సర్పంచ్ చింతపూరి లక్ష్మి, చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, కోయవాగు ఉప సర్పంచ్ ఆదె రాజు, చింతగూడ ఎంపిటిసి కుమార్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఏఈఓల సమస్యలు పరిష్కరించాలని ఏడీఏకు వినతి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

వ్యవసాయశాఖలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈఓ)లు క్షేత్రస్థాయిలో ఎన్నో విధానపరమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఈఓల జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో శనివారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో ఏడీఏ రాజుల నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సర్వే నంబర్లు వారిగా హద్దులు, మరియు అట్టి సర్వే నంబర్లలో ఉన్నటువంటి రైతులకు చెందిన భూమి సబ్ సర్వే నెంబర్ యొక్క హద్దులను ప్రభుత్వం ద్వారా వెంటనే అందజేయాలని, అదే విధంగా పంట నమోదు కార్యక్రమంలో రైతులను భాగస్వాములుగా చేస్తూ వారి యొక్క పొలాలకు హద్దులను చూపించాలని, యాప్‌లు పనిచేయకపోవడం వల్ల సర్వే నంబర్లలో వేసిన పంటలను గుర్తించడం కష్టం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



మారుమూల ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో నెట్‌వర్క్ కనెక్షన్‌లు, వివరాలు పొందుపరడానికి అన్ని ప్రాంతాలకు నెట్‌వర్క్ వచ్చే విధంగా ఫ్రీక్వెన్సీ పెంచాలని, ఆరు సంవత్సరాల క్రిత ఇచ్చినటువంటి ట్యాబులు పనిచేయడం లేదని వెంటనే వీటి ప్లేస్‌లో నాణ్యమైనటువంటి ప్రభుత్వం అందించాలన్నారు. సామన్య ఉద్యోగులైన ఏఈఓలు ప్రతీరోజు రైతుల సేవలో గ్రామస్థాయిలో తిరిగి పనిచేస్తున్నారని నెలకు ప్రయాణ ఖర్చు రూ. 7 వేల నుండి రూ. 9 వేల వరకు అవుతుందని కావున ఎఫ్‌టీఏను రూ. 7500కు పెంచాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని, అదే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారుల సిమ్‌లకు రిచార్జ్ చేసే వరకు యాక్టివిటిలో,యాప్‌లో హాజరు వేయడం వీలు కాదన్నారు. ప్రభుత్వం విధానపరమైన చర్యలు తీసుకునే వరకు వ్యవసాయ విస్తరణ అధికారులను పరిపాలన పరంగా ఇబ్బందులకు గురిచేయకూడదని, ఏఈఓల పని మెరుగుపరచడం కోసం సమస్త సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారుల యూనియన్ జిల్లా జనరల్ సెక్రటరి రవితేజ, కోశాధికారి రాజేశ్వర్, జిల్లాలోని ఏఈఓలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతీ ఒక్కరు పాటించాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

రవాణాశాఖ నిబంధనలు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రమాదాలను అరికట్టడానికి చేయవల్సిన అవగాహన కార్యక్రమంను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోజు రోజుకు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రూల్స్ ను ప్రతీ ఒక్కరు పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడుకోవడాలు, మద్యం సేవించి వాహనాలు



నడపడం ద్వారానే ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకుని ప్రమాదాల నిర్మూలన చేయడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్, న్యాయవాదులు దీపక్‌రావు, రజీహైదర్,రవీందర్,శ్రీనివాస్, రాజీవ్‌రెడ్డి, నరహరి,ప్రసాద్, చంద్రకుమార్,కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# పట్నాపూర్ ఉపసర్పంచ్‌పై ఎంపీడీఓకు ఫిర్యాదు

జైనూర్,ప్రభాతవార్త

ఎన్నికల్లో తప్పుడు ధృవపత్రాలు సమర్పించి ఉపసర్పంచ్‌గా ఎన్నికైన పాట్నాపూర్ ఉప సర్పంచ్ చాటె శివారంపై చర్యలు తీసుకోవాని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బీజే శివాజి, గారుడె జగదీష్, గారుడె కమలలు ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని వార్డు నెం.2 వార్డు సభ్యుడు అయిన చాటె శివరాం తనకు ముగ్గురు సంతానం ఉన్నప్పటికి తప్పుడు సమాచారం అందిస్తు ఎన్నికల్లో పాల్గొన్నాడని, వార్డు సభ్యుడిగా ఎన్నికై ఉప సర్పంచ్ అయ్యాడన్నారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



# ముమ్మరంగా పింఛన్ కార్డుల పంపిణీ

జైనూర్,ప్రభాతవార్త

ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్ కార్డులను నాయకులు శనివారం ముమ్మరంగా పంపిణి చేశారు. మండలంలోని మార్లవాయి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, పాట్నాపూర్, గుడామామడా గ్రామాల్లో ఎంపీపీ కుమ్ర తిరుమలలు ఈ పింఛన్ కార్డులను పంపిణి చేశారు. అర్హులైన అందరికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్ అందించి ఆదుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమపథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ప్రతిభ, ఖందారె బాలాజి, నాయకులు కనక వెంకటేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

# చదువుతో పాటు ఆరోగ్యంపైన దృష్టి సారించాలి

జైనూర్,ప్రభాతవార్త

విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యంపైనా దృష్టిసారించాలని ఎంపీపీ కుమ్ర తిరుమల అన్నారు. శనివారం మండలంలోని పాట్నాపూర్‌లో గల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించి మాట్లాడారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల విద్యప్రమాణాలు మెరుగు పరిచేందుకు వారిపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకొని విద్యావంతులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని , ఉన్నత చదువులు చదివి మేధావులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు విశ్వనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీఓ కుమ్ర తిరుమల

# గురుకులాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న గురుకులాలలో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎస్సీ గురుకులాలలో చేపట్టే స్వచ్ఛ గురుకుల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 11 వరకు జిల్లాలో ఉన్న 6 ఎస్సీ గురుకుల పాఠశాలలో పకడ్బందీగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గురుకులాల్లో సెప్టెంబర్ 5న చెత్త తొలగింపు, సెప్టెంబర్ 6న పాఠశాల భవనం, పడక గదులను శుభ్రం చేయడం, సెప్టెంబర్ 7న టాయిలెట్స్ నీటి ట్యాంకులు శుభ్రం చేయడం, పారిశుద్ధ్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 8, 9, 10న వివిధ కార్యక్రామలను నిర్వహించిన 11న ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెపన్నారు. స్వచ్ఛ



గురుకుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ జిల్లాలోని గురుకులాలను పూర్తి స్థాయిలో స్వచ్ఛంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సూపరింటెండెంట్లు, సంబంధించిన అధికారులు, తదితరులున్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సమస్యలొండొద్దు

**- అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**

**కరీంనగర్ ప్రతినిది, ప్రభాతవార్త:** జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పాఠశాలలను తీర్చిదిద్దేలా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కెజిబివి మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేకాధికారులు, ప్రధానోపాధ్యాయులతో స్తానిక సంస్తల అదనపు కలక్టర్ గరిమ అగర్వాల్ సమావేశం నిర్వహించారు. వసతి గృహాల్లో విధ్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలను చేపట్టాలన్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అసవరమైన మెడికల్ కిట్ ను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. టాయిలెట్లలో శానిటేషన్ పనులు ప్రతిరోజు జరిగేలా



చూడాలన్నారు. ప్రతి మంగళ, శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఒక గదిలో ఎక్కువ మంది పిల్లలను ఉంచరాదని ఆమె అదికారులను ఆదేశించారు. పాఠశాలలకు అవసరమయ్యే డెస్క్ బల్లాలు, మెస్ డోర్‌లను ఏర్పాటు చేయాలని, నిధుల కొరత ఏర్పడినట్లయితే మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పునరుద్దరణ పనులకు దాతలు ముందుకు వస్తే మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాట్సాల్ టోప్పొ, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, కెజిబివి స్పెషల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



# మానవతా శిఖరం గాంధీజీ

**- అడిషనల్ కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్‌లాల్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** గాంధీజీ సిద్దాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్‌లాల్ అన్నారు. గాంధీజీ మానవతా శిఖరమని అభివర్ణించారు. గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్, గాంధీ ఫ్యామిలీ సంయుక్త ఆద్వర్యంలో నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా గాంధీజీ సిద్దాంతాల పట్ల యువత, విధ్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లు, కరపత్రాలను డాక్టర్ అశోక్‌తో కలిసి క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల మాట్లాడుతూ ఇప్పుడున్న యాంత్రిక ప్రపంచానికి గాంధీజీ సిద్దాంతాలు తప్పనిసరిగా అవసరమని, ఆ క్రమంలో విధ్యార్థులకు, యువకులకు



గాంధీజీ సిద్దాంతాల పట్ల అవగాహన సదస్సులు, చర్చా గోష్టులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత రేండ్ల కళింగ శేఖర్, పెద్దపల్లి జిల్లా సామాజిక వేత్త వేముల రామ్మూర్తి, ఆడెపు స్వతంత్ర కుమార్, కృష్ణ, శివ తదితరులున్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మొదటి పేజీ తరువాయి

**- పోలీస్ కమిషనర్ సత్యనారాయణ**

కరీంనగర్ బస్టాండ్ ఆవరణలోని ఇన్‌గేట్ వద్ద ట్రాఫిక్ సంబంధిత అంశాలపై న్యాయ అవగాహన సదస్సును డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, బార్



అసోసియేషన్, ఆర్‌టిఏ, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కోర్టు నుంచి బస్టాండ్ వరకు వివిధ విద్యాసంస్థల విధ్యార్థులు, ఆటో డ్రైవర్లు, బార్ అసోసియేషన్ సభ్యులు, ఆర్టీఏ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా సిపి సత్యనారాయణ మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తి విధిగా డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించడంతో ప్రాణనష్టం ఉండదన్నారు. మైనర్లను ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడుపుటకు ప్రోత్సహించవద్దని , ఒకవేళ నడిపి ఇతరులను ప్రమాదాలకు గురిచేస్తే వారి తల్లిదండ్రులు శిక్షార్హులవుతారని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ జిల్లాలో డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సేవను పొందవచ్చని జిల్లా సీనియర్ జడ్జి బి.సుజయ్ తెలిపారు. కార్యక్రమంలో వెహికిల్ ఇన్స్‌పెక్టర్ నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ సెక్రటరీ నాగరాజు, ట్రాఫిక్ ఏసిపి విజయ్ కుమార్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, వివిధ కళాశాలల విధ్యార్థులు, ఆటో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# మోటార్ వెహికిల్ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**- సబ్‌కోర్టు సీనియర్ సివిల్ జడ్జి భారతి**




**మంథని - ప్రభాతవార్త:** మోటర్ వెహికిల్ చట్టంపైన ప్రస్తుతం ప్రతి ఒక్క వ్యక్తికి అవగాహ కల్గి ఉండాలని మంథని సబ్‌కోర్టు సీనియర్ సివిల్ జడ్జి భారతి అన్నారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ట్రాఫిక్ చట్టాలతో పాటు లీగల్ అవేర్‌నెస్ సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార ్యక్రమానికి ఆమె ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనం కల్గిన ప్రతి ఒక్కరికి వాహన వినియోగదారుల చట్టంపై అవగాహన కల్గి ఉండాలన్నారు. వాహనం ఉన్న వ్యక్తికి లైసెన్సు, వాహనం ఇన్సురెన్సు, ఆర్సికార్డు, తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనం నడిపించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మైనర్లు వాహనం నడిపిస్తే వారిపైన మోటర్‌వెహికిల్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయటం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే ప్రమాదాలకు కారణమవుతారని అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అతివేగంగా వాహనాలునడిపించి ప్రాణాలు పోగొట్టుకోవద్దని తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆమె అన్నారు. సమావేశం అనంతరం విద్యార్తులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జడ్జి స్వాతి, బార్‌అసోషియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్ల నాగరాజు, సీనియర్ న్యాయవాది సదన్‌కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్, రాణి, కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ మహేశ్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సేవలో హైకోర్టు జడ్జి వేణుగోపాల్



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం రాష్ట్ర హైకోర్టు జస్టిస్ వి.వేణుగోపాల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అంతేకాకుండా జస్టిస్ రాక సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం స్వీకరించారు. కాగా ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదాలను అందించి ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కోర్టు జడ్జీ వినీల్ కుమార్, ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రాజేశ్వర రావు, సూపరిండెంట్లు సునీల్ శ్రీనివాస్ శర్మతో పాటు ఆలయ ఆర్చకులు జగిత్యాల ఆర్‌డివో మాధురి, డిఎస్‌పి ప్రకాష్, సిఐ రమణమూర్తి, ఎస్ఐ చిరంజీవి, తహాశీల్దార్ సుజాత, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డులకు ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకం వర్తింపు

**- ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అభిలాష్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆహార భద్రత కార్డులకు ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకం వర్తిస్తుందని ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అభిలాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పాత రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు కలిగి ఉన్న వారికి మాత్రమే ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, తాజాగా తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారంగా ఆహార భద్రత కార్డులకు సైతం ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలను వర్తింపజేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి నుంచి ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలు పొందడానికి ఆహార భద్రత కార్డు తప్పనిసరిగా సంబంధిత ఎంప్యానెల్డ్ ఆసుపత్రి వారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

